


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 2 మే 2025 పేజీలు 15


## చెరువుల అభివృద్ధికి, మూసీ ప్రక్షాళనకు

# వ్యతిరేకం కాదు

- ఏడాది కాలంలో పేదల ఉసురుపోసుకోవడం తప్ప హైడ్రా ఉద్ధరించిందేమిటో ?
- హైడ్రా ముసుగులో పేదలు రైతుల ఉసురు పోసుకుంటున్న రేవంత్ ప్రభుత్వం
- కోర్టులు అంటే లెక్కలేనట్లు వ్యవహరిస్తూ నియంతృత్వ పాలన సాగిస్తారా..
- రైతుల పట్టా భూముల్లో ఎలాంటి తవ్వకాలు చేపట్టవద్దు
- ఎఫ్‌టిఎల్ పేరుతో రైతుల పట్టా భూములను లాక్కోవడానికి నీ అబ్బ జాగీరా అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేసిన ఎంపీ ఈటల రాజేందర్
- హైడ్రాకు హైకోర్టు ఆదేశాలు అంటే ఇంత లెక్కలేని తనం ఎందుకు అంటూ నిలదీత



కూకట్ పల్లి మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హైడ్రాను తీసుకువచ్చి పేద మధ్యతరగతి ప్రజలు, రైతుల ఉసురుపోసుకుంటుందని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ఆరోపించారు. గురువారం కూకట్ పల్లి నల్ల చెరువును బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్రావు, మాధవరం కాంతారావులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాము చెరువుల అభివృాఎద్ధికి గాని, మూసీ ప్రక్షాళనకు గాని వ్యతిరేకం కాదని, చట్టబద్ధంగా, ప్రజాస్వామ్యబద్ధంగా, కోర్టు ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. అలాంటి వేమి పట్టించుకోకుండా 'తమ అబ్బ జాగీర్ ' అన్నట్లుగా పట్టాదారుల భూములను దౌర్జన్యంగా లాక్కుంటామంటే చూస్తూ ఉరుకునే ప్రసక్తి లేదని ఈటెల రాజేందర్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కూకట్పల్లి నల్ల చెరువు శిఖం భూమి 7.36 ఎకరాలైతే, ఎఫ్ టి ఎల్ పరిధి మాత్రం 22 ఎకరాల వ్యవసాయ పట్టాభూముల్లో మిగతా 2లో

## బీసీల శకం ప్రారంభమైంది

- 50 బీసీ సంఘాలతో సమావేశం
- యోధులకు సాధ్యం కాని పనిని నేను సాధించాను
- తన పదవి బీసీల కోసం ఉపయోగిస్తా
- మోదీ, అమిత్ షా ,మోహన్ భగత్‌ల వల్లనే సాధ్యమైంది
- బిజెపి బీసీల పార్టీగా మారింది
- కులగణన లేకనే జస్టిస్ రోహిణి కమిషన్ రిపోర్టు మరుగున పడింది
- ఉద్యమంతో పాటు వ్యూహాలు కూడా అవసరమే
- జనాభా ప్రకారం రిజర్వేషన్లు బీసీ మంత్రిత్వ శాఖ సాధిస్తా
- త్వరలో బీసీ నేతలతో ఢిల్లీ వెళ్లి ప్రధానిని సన్మానిస్తా
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా జనగణనలో కుల గణన బీసీల చారిత్రాత్మక విజయం అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృాఎష్ణయ్య అన్నారు. ప్రధాని మోడీ నిర్ణయంతో బీసీల శకం ప్రారంభమైందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో 40 బీసీ సంఘాలతో జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ నీలా వెంకటేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. 94 ఏండ్లుగా పరిష్కారము కానీ సమస్యకు మిగతా 2లో

## అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్ ఆర్.వి కర్ణన్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):రానున్న వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు, అసంపూర్తిగా ఉన్న నాలా అభివృాఎద్ధి పనులన్నింటినీ పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్.వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం కమీషనర్ ఎల్బీనగర్ జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తో కలిసి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమీషనర్ నాగోల్ సాయి నగర్ నుండి ఆర్టిఓ ఆఫీస్ వరకు సుమారు 350 మీటర్ల స్టార్మ్ వాటర్ బాక్స్ డ్రెయిన్ పనులు, ఉప్పల్ ఎస్.ఆర్.డి.పి నేషనల్ హైవే ఫ్లైఓవర్ పనులు, బైరామల్ గూడ ఫ్లైఓవర్ కింద బ్లాక్ లో వివిధ క్రీడలను ప్రోత్సహించేందకు చేపట్టిన పనులు పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ఎల్బీనగర్ జోన్ లో లోతట్టు ప్రాంతాల్లో వరద ముంపు నివారణకు చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు గాని, ఎస్.ఎన్.డి.పి ద్వారా చేపట్టిన నాలా అసంపూర్తి పనులన్నింటిని వచ్చే వర్షాకాలం లోపు పూర్తి చేసేందుకు తగిన అన్ని చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో ఏమైనా సమస్యలు ఉన్న నేపథ్యంలో తనకు తెలియజేయాలని సూచించారు. బైరామల్ గూడ ఫ్లైఓవర్ కింద బ్లాక్ లో క్రీడలను ప్రోత్సహించేందుకు 6 బ్లాక్ లలో చేపట్టనున్న పనులను పరిశీలించి క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని కమిషనర్ సూచించారు.నాగోల్ సాయి నగర్ నుండి ఆర్ టి ఓ ఆఫీస్ వరకు 350 మీటర్ల వరకు చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. స్టార్మ్ వాటర్ నిర్మాణం వలన ఎన్ని కాలనీలకు ప్రయోజనం కలుగుతుందని కమీషనర్ ఈఈ రమేష్ బాబును వివంణ కోరగా సుమారు 5 కాలనిలో వరద ముంపు నివారణ అవుతుందని ఈఈ కమీషనర్‌కు వివరించారు. ఎప్పటి వరకు పూర్తి అవుతుందని కమిషనర్ ఈఈ ని అడుగగా మిగతా 2లో



# కుల గణనకు ఆద్యుడైన రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జనాభా లెక్కల్లో కులగణన చేయాలన్న కేంద్ర నిర్ణయంపై పలు బీసీ సంఘాలు హైదరాబాద్ లో సంబరాలు చేశాయి. జాతీయ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు ఆళ్ల రామకృాఎష్ణ ఆధ్వర్యంలో గురువారం హైదర్ గూడ కూడలిలో ఉన్న జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆళ్ల రామకృాఎష్ణ మాట్లాడుతూ... గత పదేళ్ల నుండి మోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం నేడు, రేపు అంటూ సాధారణ జనాభా లెక్కలు కూడా వాయిదా వేసుకుంటూ వచ్చిందన్నారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు, మణిపూర్ నుంచి ముంబై వరకు వేలాది కిలోమీటర్లు పాదయాత్ర చేసి దేశంలో ఉన్న ప్రజలందరిని ఐక్యం చేస్తూ కులగణన ప్రాముఖ్యతని ప్రచారంలో ప్రజలకు వివరిస్తూ దేశ వ్యాప్తంగా జనగణనలో కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ ఒత్తిడి తీసుకువచ్చిన సందర్భంగా జనగణనతో పాటు కులగణన కూడా ప్రకటించారని రామకృాఎష్ణ తెలిపారు. ఈ ప్రక్రియను ఎలాంటి అవకతవకలకు తావు ఇవ్వకుండా, వేగవంతం చేయాలని మోదీకి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చిన లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లకు ఆయన కృాఎతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీసీ ఆజాద్ ఐకాస ఛైర్మన్ బత్తుల సిద్దేశ్వర పటేల్ కాంగ్రెస్ సీనియర్ నేత రామన్ గౌడ్, బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# చెరువుల అభివృద్ధికి, మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు

**మొదటి పేజి తరువాయి :**
విస్తరించి ఉందని పేర్కొన్నారు. వందల ఏళ్ళ క్రితం నుంచి వ్యవసాయం చేసుకుంటూ పూర్తి స్థాయి పట్టాహక్కులు కలిగిన ఉన్న రైతులతో సంప్రదించి, చట్టబద్ధంగా వారికి ఇవ్వాల్సిన నష్ట పరిహారం ఏవిధంగా, ఏ రూపంలో ఇస్తారో స్పష్టం చేయకుండా పోలీసుల పహార పెట్టి బుల్డోజర్లతో గెదెలు, ఆవుల కోసం ఏర్పాటుచేసుకున్న షెడ్లను తొలగించి మరీ బావులు తవ్వినట్లు మట్టి తీయడేమిటని ప్రశ్నించారు. హైడ్రా అధికారులను పలు మార్లు కలిసి విన్నవించినా పట్టించుకోక పోవడంతో పట్టాదారులైన రైతులు హైకోర్టును ఆశ్రయించారని, పూర్తి విచారణ జరిపిన రాష్ట అత్యున్నత న్యాయస్థానం రైతుల పట్టా భూముల్లో ఎలాంటి చర్యలు చేపట్టకూడదని ఆయన అన్నారు. అదేవిధంగా జేసీబీలు, బుల్డోజర్లతో ఎలాంటి తవ్వకాలు చేపట్టవదని, ప్రస్తుతం చేపడుతున్న పనులను నిలిపివేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోకుండా అధికారులు పనులు చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నర కాలంలో అనేక మార్లు సుప్రింకోర్టు, హైకోర్టు ప్రభుత్వానికి, ప్రభుత్వ అధినేతకు మొట్టికాయలు వేసినా, చివాట్లు పెట్టినా కోర్టులు అంటే లెక్కలేనట్లు వ్యవహరిస్తూ నియంతృాఎత్వం పాలన సాగిస్తారా అని ఎంపీ ఈటెల రాజేందర్ నిలదీశారు. హైడ్రా అరాచకాలపై ప్రజలు, కోర్టులు తిరగబడే సరికి హైడ్రా అధికారులను పలు మార్లు కలిసి విన్నవించినా పట్టించుకోక పోవడంతో పట్టాదారులైన రైతులు హైకోర్టును ఆశ్రయించారని, పూర్తి విచారణ జరిపిన రాష్ట అత్యున్నత న్యాయస్థానం రైతుల పట్టా భూముల్లో ఎలాంటి చర్యలు చేపట్టకూడదని, జేసీబీలు, బుల్డోజర్లతో ఎలాంటి తవ్వకాలు చేపట్టవదని, ప్రస్తుతం చేపడుతున్న పనులను నిలిపివేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోకుండా అధికారులు పనులు చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నర కాలంలో అనేక మార్లు సుప్రింకోర్టు, హైకోర్టు ప్రభుత్వానికి, ప్రభుత్వ అధినేతకు మొట్టికాయలు వేసినా, చివాట్లు పెట్టినా కోర్టులంటే లెక్క లేదన్నట్లుగా వ్యవహరిస్తూ నియంతృాఎత్వ పాలన సాగిస్తారా అని ఎంపీ ఈటల రాజేందర్ హైడ్రాచకాలపై , కోర్టులు తిరగబడే సరికి తోకముడిచి దొడ్డిదారి వ్యవహారాలు నడిపిస్తుందని, హైడ్రా ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తుందో సమాజానికి అర్థమైందని ఈటెల రాజేందర్ ఆరోపించారు. ఏడాది కాలంలో పేదల ఉసురుపోసుకోవడం తప్ప హైడ్రా ఉద్దరించిందేమిటో చెప్పాలన్నారు. జనాభా గణనతోపాటు బీసీ గణన చేపడతామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలంతా స్వాగతిస్తున్నారని, ఇది చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. 60 ఏళ్ళ దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ఏనాడైన బీసీలు గుర్తించారని అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీసీల ఓట్ల కోసం చెప్పి 60శాతం ఉన్న బీసీల జనాభాను 42శాతానికి తగ్గించి ఇప్పుడు ఏదో సాధించినట్లు గొప్పలు చెప్పుకోవడం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. ఈ సమావేశంలో నల్లచెరువుల పట్టా దారులైన రైతులతోపాటు కన్వీనర్ జి. శ్రీకర్రావు, అర్శనపల్లి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్ ఆర్.వి కర్ణన్

**మొదటి పేజి తరువాయి :**నెల రోజుల్లో పూర్తి అవుతుందని వివరించారు. వచ్చే వర్షాకాలం నాటికి పూర్తి చేయాలని కమిషనర్ ఈఈ ని ఆదేశించారు. బాక్స్ డ్రెయిన్ గాని, నాలా అభివృాఎద్ధి పనులు అసంపూర్తి పనులన్నింటినీ పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జోనల్ కమీషనర్ ను ఆదేశించారు. అనంతరం ఉప్పల్ చౌరస్తా వద్ద ఎస్.ఆర్.డి.పి ఫ్లైఓవర్ పనులతో పాటుగా నేషనల్ హైవే నారాపల్లి సిపిఆర్ఐ వరకు చేపట్టిన పనులను కూడా ఈ సందర్భంగా కమిషనర్ పరిశీలించారు. ఎస్.ఆర్.డి.పి పనుల పూర్తి కాకపోవడానికి గల కారణాలు జోనల్ కమిషనర్ నుండి వివరణ కోరగా జోనల్ కమీషనర్ మాట్లాడుతూ... ఫ్లైఓవర్ పనులలో వేరియేషన్ కారణంగా ప్రభుత్వానికి నివేదించినట్లు ప్రభుత్వ అనుమతి రాగానే పనులు చేపట్టడం జరుగుతుందని కమిషనర్ కు వివరించారు.కమిషనర్ వెంట జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, హయత్ నగర్, ఉప్పల్ డిప్యూటీ కమిషనర్లు తిప్పర్తి యాదయ్య, ఆంజనేయులు, ఇంజనీరింగ్ మెయింటెనెన్స్ ఈ ఈ లు కార్తీక్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల శకం ప్రారంభమైంది

**మొదటి పేజి తరువాయి :**బిజెపి ప్రభుత్వం పరిష్కారం చూపిందని అన్నారు. బీసీలకు ఇదొక చారిత్రాత్మక దినం అన్నారు. విద్య వైద్యం రాజకీయ ఆర్థిక రంగాలలో జనాభా దామాషా ప్రకారం బీసీలకు వాటా లభించనున్నదని చెప్పారు. ప్రధాని మోడీ హోం మంత్రి అమిత్ షా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భక్తుల వల్లనే ఇది సాధ్యమైంది అన్నారు. బిజెపి బీసీల పార్టీగా మారిందని జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు బీసీ మంత్రిత్వ శాఖ కూడా త్వరలో సాధిస్తామని అన్నారు. జస్టిస్ రోహిణి కమిషన్ రిపోర్టు బీసీల కుల గణన లేకపోవడం వలన మరుగున పడిందని తెలిపారు. బీసీలంతా హిందువులేనని మతం మారేవారికి ప్రయోజనాలు ఇచ్చినప్పుడు బీసీలకు ఎందుకు ఇవ్వరని అమిత్ షాను ప్రశ్నించినట్లు ఆయన చెప్పారు. బీసీలకు మంచి రోజులు ప్రారంభం అయ్యాయని అన్నారు. పార్టీల భేదం లేకుండా ప్రధానిని ప్రశంసించాలని చెప్పారు. త్వరలో బీసీ నేతలతో ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీని సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం బీసీ మేధావుల ఫోరం అధ్యక్షుడు ఆళ్ల రామకృాఎష్ణ మాట్లాడుతూ.. ఎంపీ ఆర్ కృాఎష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఈ విజయం అందించాడని అన్నారు. బీసీలంతా ఆయనకు రుణపడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బత్తుల సిద్దేశ్వర్, సి రాజేందర్, గొరిగె మల్లేష్, రాందేవ్ మోడీ ,వేముల రామకృాఎష్ణ, అంజి యాదవ్, శివుడు తదితరులు పాల్గొన్నారు

## అబ్దుల్లపూర్ మెట్ మండల వ్యాప్తంగా మే డే వేడుకలు




హయత్ నగర్, మేజర్ న్యూస్: అబ్దుల్లపూర్ మెట్ మండల వ్యాప్తంగా మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం అబ్దుల్లపూర్ మెట్ మండల కార్యదర్శి ఈ.నర్సింహ్మా మాట్లాడుతూ అబ్దుల్లపూర్ మెట్ మండలంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసుకుని కార్మికులతో కలిసి బాటసింగారం పండ్ల మార్కెట్ లో సిఐటియూ కార్మిక సంఘం జెండా మే డే సందర్భంగా ఆవిష్కరణ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వీరయ్య గుండె శివకుమార్, శివశంకర్, వెంకటేష్, కార్మికులు మసూద్ భాయ్, శంకర్, రాములన్న, శ్రీను, దులప్ప తదితరులు పాల్గొన్నారు .

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం – సీఎన్.రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుటుందని ఆ పార్టీ నాయకులు, రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో ప్రభుత్వం అమలుపరుస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సీఎన్.రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ మేరకు కార్మికనగర్‌లో 808 నెంబర్‌తో గల రేషన్ షాప్‌లో అందుబాటులో ఉన్న సరుకులు, సన్న బియ్యం క్వాలటీ, రేషన్ కార్డుల వివరాలను పరిశీలించిన అనంతరం అక్కడ ఉన్న వారికి తానే స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.



పండ్లు పంపిణి: బీ ఎస్ ఎన్ ఎల్ రిటైర్డ్ ఉద్యోగి తెలుగు రాజ్యం ఫౌండేషన్/ట్రస్ట్ అధ్యక్షుడు గోపరాజు రవి ఆధ్వర్యంలో పేదలకు పండ్లు పంపిణి చేశారు – **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## తెలంగాణ ఓపెన్ ప్రైజ్ మనీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : క్రీడలకు, క్రీడాకారులకు ప్రభుత్వం ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.గురువారం చందానగర్ పీజేఆర్ స్టేడియంలో అథ్లెటిక్స్ ఎన్ఐఎస్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ ఎంవి ప్రసాద్ ఆధ్వర్యంలో ముద్దనాస్ తెలంగాణ ఓపెన్ ప్రైజ్ మనీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రతీ ప్లేయర్ గెలువు, ఓటములను స్ఫూర్తిగా తీసుకోవాలి. గెలిచినప్పుడు పొంగిపోవడం, ఓడినప్పుడు కుంగిపోకుండా కెరీర్ కొనసాగించాలి. ఆటలో ఎత్తుపల్లాలు సహజం అని అన్నారు.క్రీడాకారులలో దాగిన సృాఎజనాత్మకత ను బయటకి వెలుగు దీయడానికి క్రీడలు ఎంతగానో తొడపడుతుందని , పిల్లలకు చదువుతో పాటు క్రెడలకు ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ మరియు క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## బీఆర్‌టీయు ఆధ్వర్యంలో ఘనంగా మేడే



కాప్రా, మేజర్ న్యూస్: బీఆర్ టీయు యూనియన్ ఆధ్వర్యంలో మల్లాపూర్ డివిజన్ లో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.బీఆర్ టీయు జీహెచ్ఎంసీ యూనియన్ కాప్రా అధ్యక్షుడు కురుమన్న ఆధ్వర్యంలో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి పెద్ది సుదర్శన్ ముఖ్య అతిథిగా హాజరై, జెండాను ఎగర వేశారు. ఈ కార్యక్రమంలో యస్ ఎఫ్ ఏ లక్ష్మీ, కాప్రా సర్కిల్ పారిశుద్ధ్య కార్మికులు శ్రీనివాస్, నరేష్, చంద్రకళ, వజ్రమ్మ, రాములమ్మ, నరసింహ, భరత్ భరత్ కుమార్ తదితరులు ఎత్తున పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గం లోని గాంధీనగర్ డివిజన్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు (20), (6,49,500) చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్ ముషీరాబాద్ నియోజకవర్గ వివిధ డివిజన్ల ప్రెసిడెంట్లు రాకేష్ కుమార్, వల్లల శ్యామ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ ముదిరాజ్, కార్యదర్శి ఆకుల అరుణ్ కుమార్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు, ముఠా నరేష్, ముచ్చ కుర్తి ప్రభాకర్, ముదిగొండ మురళి, పూన్న సత్యనారాయణ, ఖలీల్, శ్రీహరి, కుమారస్వామి, నర్సింగ్, సత్తి ,యాదగిరి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

**12వ వార్షికోత్సవ మహాసభ కరపత్రం ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు సెల్వా చారి**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహనీయుల ప్రాంగణంలో మే డే ను పురస్కరించుకొని కార్మిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘం 12వ వార్షికోత్సవ మహాసభ కరపత్రం రాష్ట్ర అధ్యక్షులు నెల్లోజు సాల్వాచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాల్వాచారి మాట్లాడుతూ మే 12 న కొత్తపేట లోని బిజెఆర్ భవన్లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అసంఘటితరంగ కార్మికులు పెద్ద ఎత్తున హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, కార్యదర్శి తెలంగాణ శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మైనం నిరంజన్, ధర్మయ్య, యాదగిరి, విశ్వబ్రాహ్మణ సంఘం ఎల్. బి. నగర్ నియోజకవర్గ అధ్యక్షులు అందోజు శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని మూసా పేట సంతోష్ దాబా హెూటల్ లో గురువారం పంచశీల స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 2008-2009 బ్యాచ్ విద్యార్థులు అనాటి ఉపాధ్యాయులతో కలిసి తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆటలు, పాటలతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉన్నత స్థాయి లో ఉన్నవారు పేద విద్యార్థులకు సహాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సంతోష్, రూప, శాలిని, విజయలక్ష్మి, నూరి తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్ టీయుసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం వద్ద గురువారం టీఎన్ టీయుసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీఎన్ టీయుసీ జాతీయ ప్రధాన కార్యదర్శి బత్తిని నర్సింహం గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీఎన్ టీయుసీ జాతీయ అధ్యక్షులు ఆర్. రామ్మోహనరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు యానాల అనంతరెడ్డి హజరై, కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్ టీయుసీ జెండా ఎగుర వేశారు. అనంతరం జీహెచ్ ఎంసీ కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు పత్తి రాములు, అంజిరెడ్డి, లక్ష్మయ్య, వాసిమ్, కార్మికులు పాల్గొన్నారు.

## కార్మికుల శక్తి లేనిది సమాజం ముందుకు వెళ్లదు

– గొట్టిముక్కల పాండురంగరావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కార్మికుల శక్తి లేనిది సమాజం ముందుకు వెళ్లదని.. కార్మిక కర్షకుల అధునాతన సాంకేతక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ముందుకు వెళ్లడం ప్రస్తుత అవసరమని తెలంగాణ రాష్ట్ర చలాన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాండురంగారావు అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ద్వారాక నగర్ లో మేడే వేడుకలకు ముఖ్య అతిథిగా గొట్టిముక్కల పాండురంగ రావు పాల్గొన్నారు. . ఈ సందర్భంగా పాండురంగరావు మాట్లాడుతూ కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుందని అన్నారు. వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం అని అన్నారు. కార్మికుల ఐక్యత, పోరాటా లకు నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. ఈ సందర్భంగా కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మికులకు గొట్టిముక్కల పాండురంగ రావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సినిమా రచయితల సంఘం అధ్యక్షులు పులి అమృత్, జిల్లా సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు భాస్కర్, నాయకులు అశోక్ శోభన్ క్రిష్ణ భాజీ పాల్గొన్నారు.

## సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే వేడుకను గురువారం మల్కాజిగిరిలో సిపిఐ, ఏఐటి యుసి సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మల్కాజిగిరి చౌరస్తా,నేరేడ్ మెట్ చౌరస్తా, కాకతీయ నగర్, నిర్మల్ నగర్ లేబర్ అడ్డా, వినాయక్ నగర్ సిపిఐ ఆఫీస్ లో సిపిఐ ఏఐటీయుసీ ఆధ్వర్యంలో అరుణ పతకాలు ఎగర వేశారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ మండల కార్యదర్శి టి. యాదయ్య గౌడ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు కాసర్ల నాగరాజు, కే.అశోక్, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి జె. వెంకటరమణ, మండల కార్యదర్శి బి.యాదగిరి, జిల్లా నాయకు లు ఎస్ కే అజీజ్, జేన్ను, రాములు ఏఐవైఎఫ్ నాయకులు అబ్దుల్ గని, ఎండి యూసుఫ్, మహమ్మద్ నవాబ్, ఏం.నర సింహ, కొంగ ప్రభాకర్, మహిళా నాయకురాలు హేమలత, సుమిత, వాసంతి,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భవన్‌లో మే డే వేడుకలు



జూబ్లీహిల్స్,మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భవన్లో మే డే సందర్భంగా టిఎన్టియుసి జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పాలిక్ బ్యూరో సభ్యులు బక్కిన నరసింహులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి నాయకులు ఎంకే బోస్, కిషోర్ బాబు, ఏబీఆర్ మోహన్ రావు, రాజశేఖర్, జగదీష్ ప్రసాద్ బాబాయ్, ఆర్ సుబ్రహ్మణ్యరావు , జోగి నాయుడు కిషోర్ కనకరత్నం, పెద్ద నరసింహ, సుబ్బారావు, శాస్త్రి, యాదగిరి, మల్లేష్, జనార్ధన్ , కృష్ణ, శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్న కార్యక్రమం లో టిఎన్టియుసి రాష్ట్ర మాజీ నాయకులు ఏబీఆర్ మోహన్ రావు ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.

## జనగణనలో కుల గణన చేపట్టే చారిత్రిక నిర్ణయానికి

# ప్రధానికి ఓబీసీ మోర్చా పాలాభిషేకం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా జనగణనలో భాగంగా కుల గణనను చేపట్టాలన్న చారిత్రిక నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఈ సమగ్ర నిర్ణయానికి ప్రజల నుండి విశేష స్పందన వ్యక్తమవుతోంది. సమాజ సమరసత దృక్కోణంలో ఈ నిర్ణయం ఎంతో గొప్పదిగా భావిస్తున్నామని ఓబీసీ మోర్చా నేతలు తెలిపారు.ఈ నేపథ్యంలో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఓబీసీ మోర్చా గోల్కొండ జిల్లా ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గోల్కొండ జిల్లా అధ్యక్షులు చెరుకుల ఉదయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కట్ట నర్సింగ్ రావు నేతృత్వంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి కార్వాన్ అసెంబ్లీ సీనియర్ నాయకులు శివ రత్నం, దేవర శ్రీనివాస్, అమర్ సింగ్, ఉమా రాణి, అసెంబ్లీ కన్వీనర్ గోవర్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి డిజిటల్ సింగ్, అనిల్ చారి, దేవర వంశీ, శివ, సుధాకర్ యాదవ్, అర్పన్ కాంత్, ముఖేష్, కట్ల అశోక్, భాను ప్రకాష్, ప్రభు పూజారి మధుసూదన్, లక్ష్మికాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. కార్వాన్ డివిజన్ అధ్యక్షులు జగదీష్, జియాగూడ అధ్యక్షులు జగదీష్, రాజు మరియు సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ప్రజా ఆశయాల ప్రతిరూపంగా మోడీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని నాయకులు స్వర్ణాక్షరాలతో లిఖించదగ్గదిగా పేర్కొన్నారు.

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O. S. No. 1671 of 2025
Between:
Madara Gheeta and others ... Plaintiffs
and
1. The Tahsildar, Himayathnagar Mandal, Hyd. Dist.,
2. All Concerned ... Defendants
To
All Concerned (Defendant No. 2)

NOTICE

Please take notice that the above Plaintiffs have filed the above suit against the Defendants herein for Declaration of Legal Heir status to declare the Plaintiffs No. 1 to 4 as Legal Heirs of deceased late Madaram Surender @ M. Surender who expired on 07-04-2024, and the above case is posted on 12-06-2025 for your appearance if any, hence you are hereby directed to appear before the Hon'ble Court on 12-06-2025 at 10.30 a.m., either in person or through Advocate, failing which the matter will be decided in your absence as per law, hence this Notice.

( BY ORDER OF THE HON'BLE COURT )
P. SHIVA KUMAR DAS,
Advocate, R/o. H. No. 18-3-493,
0/s. ALIABAD, Hyd-53, T.G.,
Mobile No. 98493 15221

# ప్రపంచ పెట్టుబడి ధోరణులకు అనుగుణంగా పరిశోధనలు అవసరం

## - ఐఐఎం బెంగళూరు ప్రొఫెసర్ ఎంఎస్ నరసింహన్




హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచ పెట్టుబడి ధోరణులకు అనుగుణంగా పరిశోధనలు జరగాలని ముగింపు సమావేశానికి హాజరైన ఐఐఎం బెంగళూరు ప్రొఫెసర్ ఎంఎస్ నరసింహన్ తెలిపారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజ్ (ఐపీఈ) వార్షిక ఫైనాన్స్ సదస్సు 2025 ఏప్రిల్ 28 నుంచి 29వ తేదీ వరకు హైదరాబాద్లోని ఐపీఈ షామీర్పేట్ క్యాంపస్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా వాణిజ్య ప్రగతిని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చెందుతున్న వాణిజ్య పరిణామాలను భారతదేశం వ్యూహాత్మకంగా వినియోగించుకోవాలని చెప్పారు. అప్పుడే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించవచ్చన్నారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డీ చెన్నప్ప మాట్లాడుతూ భారతదేశం వికసిత భారత్ 2047 లక్ష్యానికి అనుగుణంగా ఆచరణాత్మక పరిశోధనలు అవసరమన్నారు. ఈ సందర్భంగా ఐపీఈ డైరెక్టర్, సదస్సు అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్ శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ స్థిరత్వం, గవర్నెన్స్ వంటి రంగాల మధ్య ఉన్న అనుబంధాలను అధ్యయనం చేయాలంటే అనుబంధ విషయాలలో సహకారపూర్వక దృక్పథాలు అవసరమన్నారు. ఈ సదస్సు ప్రారంభానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఎన్ఆర్ పరశురామన్ మాట్లాడుతూ ఫిన్టెక్ అభివృద్ధి, ప్రాథమిక ఆర్థిక సూత్రాల ప్రాముఖ్యతను వివరించారు. నూతన ఆర్థిక వ్యవస్థలో మార్పులను విశ్లేషించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఉత్సుక్ కన్సల్టింగ్ సహ వ్యవస్థాపకులు మోహిత్ మాట్లాడుతూ సాంకేతిక నైపుణ్యాలతో పాటు, నాయకులు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, గ్లోబల్ పోటీ సామర్థ్యం, సంస్థాగత సంస్కృతిని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ సదస్సుకు 176 పరిశోధనా పత్రాలు వచ్చాయి. అందులో ఎంపికైన 53 పత్రాలను సమర్పించారు. ఈ పత్రాలు ఫిన్టెక్, బిహేవియరల్ ఫైనాన్స్, ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ తదితర ఆరు ముఖ్యమైన థీమ్లపై ఉన్నాయి. ఈ పత్రాలను ఐఐటీలు, ఐఐఎంలు, ప్రముఖ విశ్వవిద్యాలయాలు, బిజినెస్ స్కూల్స్కు చెందిన విద్యావేత్తలు సమర్పించారు. ఈ సదస్సును ఐపీఈ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ ఎస్ శ్రీనివాస మూర్తి అధ్యక్షతన, ప్రొఫెసర్ వై రామకృష్ణ కన్వీనర్గా, డాక్టర్ స్వాతి మాథుర్, డాక్టర్ పీ కల్యాణి సహ-కన్వీనర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సులో పరిశోధకులు, విద్యావేత్తలు, నిపుణులు వివిధ అంశాలపై చర్చించారు.

# రాజీవ్ యువ వికాసం పథకం ఆన్‌లైన్ దరఖాస్తుల ఫారాలను వార్డు -మండల కార్యాలయంలో అందజేయాలి

## తహసీల్దార్ సిరిప్రగడ జ్యోతి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాజీవ్ యువ వికాసం పథకంలో లబ్ది పొందేందుకుగాను మీ సేవాల్లో దరఖాస్తు చేసుకున్న ఆన్‌లైన్ దరఖాస్తు ఫారాలను మండల కార్యాలయంలోగాని, సంబంధిత బల్దియా వార్డు కార్యాలయాల్లో ఆన్‌లైన్ దరఖాస్తు ఫారాలను సత్వరమే అందజేయాలని ఆసిఫ్‌నగర్ మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి తెలిపారు. గురువారం ఆసిఫ్‌నగర్ మండల కార్యాలయంలో ఆమె ప్రత్యేకంగా రాజీవ్ యువ వికాసం పథకంకు సంబంధించిన దరఖాస్తుల స్క్రూటినీ ప్రక్రియను ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఆసిఫ్‌నగర్ మండల పరిధిలో మీసేవా కేంద్రాలద్వారా ఆన్‌లైన్‌ద్వారా మొత్తం 16వేల వరకు దరఖాస్తు చేసుకున్నారని,,వాటిలో ఏడువేల వరకు దరఖాస్తు ఫారాలు తమకు అందినట్లు, అట్టి దరఖాస్తులను వివిధ కార్పొరేషన్ల సిబ్బంది,బల్దియా యు.సి.డి.సిబ్బంది, తమ సిబ్బందికల్సి స్క్రూటినీ ప్రక్రియను శరవేగంగా చేపడుతున్నట్లు ఆమె చెప్పారు. ఇంకా 9వేలవరకు దరఖాస్తు ఫారాలు పెండింగ్‌లో ఉన్నాయని,ఏవరైతే ఆన్‌లైన్‌లో ఈ పథకంకింద దరకాస్తు చేసుకున్నారో,అట్టి వారు ఆన్‌లైన్ దరఖాస్తు ఫారాలను సంబంధిత బల్దియా వార్డు కార్యాలయంలోగాని, మండల కార్యాలయంలోకూడ అందజేయాలని ఆమె కోరారు. తమకు వచ్చిన దరఖాస్తు ఫారాలను గత నెలనుంచి వివిధ కార్పొరేషన్ల సిబ్బంది,బల్దియా యు.సి.డి సిబ్బంది తమ కార్యాలయంలో ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను స్క్రూటీని చేసే పనిలో నిమగ్నమయ్యారని ఆమె తెలిపారు. ఏవరైనా దరఖాస్తుదారులు వ్యవసాయ రుణంకోసం దరఖాస్తు చేసుకుంటే,పట్టా పాస్‌బుక్‌ను,అంధులు,వికలాంగులు అయితే,వారు తమ సదరం సర్టిఫికేట్‌ను,కార్లకోసం దరఖాస్తు చేసుకుంటే,హెవీ డ్రైవింగ్ లైసెన్స్‌లతోపాటు తప్పని సరిగ్గా ప్రతి దరఖాస్తుదారుడు ఆన్‌లైన్ దరఖాస్తు ఫారాలతోపాటు ఆధార్‌కార్డు,రేషన్‌కార్డు,రెండు పాస్‌పోర్ట్ ఫోటోలను తప్పని సరిగ్గా తమ వెంట తీసుకునివచ్చి వార్డు కార్యాలయంలోగాని, మండల కార్యాలయంలోగాని అందజేయవచ్చని తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి తెలిపారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ యూసఫ్
- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా 'మే డే' ఉత్సవాలు




హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : మోడీ ప్రభుత్వ తిరోగమన విధానాలతో కార్మికుల హక్కులు, రక్షణ, గౌరవాన్ని భంగపరిచే 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలనీ ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ యూసఫ్ డిమాండ్ చేసారు. కొత్తగా తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాల అమలుతో కార్మికుల హక్కులపై కేంద్ర ప్రభుత్వం నిరంతర దాడులు చేస్తోందని ఆరోపించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 'మే డే' ఉత్సవాలు ఏఐటీయూసీ ఘనంగా నిర్వహించింది. హైదరాబాద్, హిమాయత్ నగర్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం వద్ద గురువారం మొహమ్మద్ యూసఫ్ అరుణపతాకాన్ని ఆవిష్కరించి, కార్మికుల ప్రదర్శనను జండా ఊపి ప్రారంభించారు. హిమాయత్ నగర్, హైదర్ గూడా మీదుగా రామ్ కోట్ షాలిమార్ ఫంక్షన్ హాల్ కు చేరుకుంది. అనం తరం ఏఐటీయూసీ హైదరా బాద్ జిల్లా అధ్యక్షులు ఏం. నరసింహ అధ్యక్షతన జరిగిన భహిరంగ సభలో మొహమ్మద్ యూసఫ్ మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని గౌరవించడానికి, న్యాయమైన వేతనాలు, మెరుగైన పని పరిస్థితుల కోసం వారి పోరాటాలను స్మరించుకోవడానికి మరియు కార్మికుల హక్కుల పోరాటానికి చిహ్నంగా 'మే డే' జరువుకుంటామని గుర్తు చేసారు. పెద్ద కార్పొరేట్ల హద్దులేని దోపిడీని సులభతరం చేయడానికి కార్మికులు కష్టపడి గెలుచుకున్న హక్కులను తగ్గించడానికి మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ మతతత్వ, నయా ఉదారవాద విధానాలను దుర్మార్గమని మండిపడ్డారు. మోదీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి దేశవ్యాప్తంగా బలమైన ఉద్యమాలు నిర్వహించవలసిన అవసరం ఉందని, ఇందుకు కార్మిక వర్గం సంసిద్ధం కావాలని పిలువునిచ్చారు. మోడీ నేతృత్వంలోని బిజెపి-ఎన్డిఎ ప్రభుత్వం నాలుగు కార్మిక కోడ్లను అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ, మే 20, 2025న కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలువునిచ్చాయని, ఈ నెల 20 న తెలంగాణ రాష్ట్రంలో అన్ని కేంద్ర కార్మిక సంఘాలతో కలసి సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలనీ మొహమ్మద్ యూసఫ్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులూ ఉజ్జిని రత్నాకర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. ప్రేమ్ పావని, కార్యదర్శులు ఎన్, కరుణకుమారి, మారగోని ప్రవీణ్ గౌడ్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. వెంకటయ్య, నేతలు ఏం. లక్ష్మి, ఏ. బిక్షపతి యాదవ్, రమేష్, రాజమౌళి, కొంరెల్లి బాబు, సిహెచ్. జంగయ్య, ఎస్. అశోక్, సిహెచ్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థుల కోసం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి పోటీలు

సనత్ నగర్,మేజర్ న్యూస్:ఐక్యరాజ్యసమితి జూన్ 5వ తేదీని ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ప్లాస్టిక్ పొల్యూషన్ అంతం చేయడం అనే అంశంపై సమితి ఈ ఏడాది ప్రత్యేక దృష్టి సారించనుంది.ఈ నేపథ్యంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి విద్యార్థుల కోసం పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది.అందులో భాగంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం నృత్యం, నాటకం, చిత్రలేఖనం పోటీలను నిర్వహించనుంది.ఈ పోటీలు మే 21, 22, 23 తేదీలలో ఉదయం 10:00 గంటల నుండి సనత్ నగర్ లోని మండలి ప్రధాన కార్యాలయంలో ఉన్న ఆడిటోరియంలో జరుగుతాయని ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.నాగేశ్వర రావు తెలిపారు.రాష్ట్రంలోని విద్యార్థులందరూ ఈ పోటీలలో పాల్గొనవచ్చని వెల్లడించారు. భూమి, నీరు, గాలి కాలుష్యం,ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, శక్తి, నీటి సంరక్షణ, మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంచడం వంటి అంశాలపై ఈ పోటీల యొక్క థీమ్లు ఉంటాయని వివరించారు.ప్రతి విభాగంలో విజేతలకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సనత్నగర్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా నిర్వహించే కార్యక్రమంలో బహుమతులు అందజేస్తారని పేర్కొన్నారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలువునిచ్చారు.

## ఘనంగా కౌలె జగన్నాథం దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుక

### శుభాకాంక్షలు తెలిపిన విశ్వకర్మ నాయకులు, కాలనీల వాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅశిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం వెంకటలక్ష్మిల వివాహ వార్షికోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విశ్వకర్మ నాయకులు, కాలనీల వాసులు పాల్గొని దంపతులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమంతో పాటు సంఘ కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొంటు సంఘీయుల అభ్యున్నతి కోసం నిరంరతరం పోరాడుతున్న కౌలె జగన్నాదం రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించి మరిన్ని సేవలు అందించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా విశ్వకర్మ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి అవంచ మురళి, అధికార ప్రతినిధి పడాల సతీష్‌చారి, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుండోజు గంగాధర్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌చారి, లీగల్ అడ్వైజర్ పగిడాల భాస్కర్‌చారి, సురేష్‌చారి, ఉపాధ్యక్షురాలు ఇంద్రాల అశ్విని, కార్యదర్శి బాణాల ఇందిర, అరుణ, ఝాన్సీ, లక్ష్మి తదితరులు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు

### నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమహాత్మా బసవేశ్వర 892వ జయంతి సందర్భంగా వనస్థలిపురం డబుల్ బెడ్ రూమ్స్ సమీపంలో ఉన్న బసవేశ్వర విగ్రహానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో దీపావళి శ్రావణ్‌కుమర్, దీపావళి శ్రీకాంత్, ప్రభాకర్, సతీష్‌కుమార్, మల్లికార్జున్, బాలు, మహేంద్ర, కుషాల్‌కుమార్, నాయకులు జిట్టా రాజశేఖర్‌రెడ్డి, చింతల రవికుమార్, మిట్టా రామ్మోహన్, సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు చల్లటి జ్యూస్ పంపిణీ చేసిన కార్పొరేటర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా నారాయణగూడ వైఎంసి చౌరస్తాలో కార్మికులు ఎర్రటి ఎండలో ర్యాలీ నిర్వహించారు. ఈ దృశ్యంను చూసిన హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ కార్మికులకు చల్లటి జ్యూసులను పంపిణీ చేయడం జరిగింది.

## నిరుపేదలకు హోప్ ఆఫ్ హంగర్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయం : పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ బ్లాక్ నెంబర్ 92 లో చిరు ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తున్న కరుణాకర్ కుమార్తె ఉషారాణి కి మల్లారెడ్డి కాలేజ్ లో ఎం.బి.ఎ సీట్ వచ్చింది... కానీ తల్లితండ్రులు కాలేజ్ బస్ ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్నారని స్థానిక నాయకులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురావడం తీసుకొచ్చారు. కార్పొరేటర్ హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వారికి సమస్యను వివరించి తగిన సాయం చేయాలని కోరారు. స్పందించిన హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వారు విద్యార్థినికి కాలేజ్ బస్ ఫిజు నిమిత్తం నలభై వేల రూపాయల చెక్ ను వివేకానంద నగర్ ఎమ్మెల్యే కార్యాలయంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థినికి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పేద విద్యార్థిని చదువుకు ఇబ్బంది రాకుండా ఆర్థిక సహాయం చేసిన హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్య ను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. హోప్ ఆ హంగర్ సంస్థ వారు గతంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం తమ దృష్టికి వచ్చిందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

మానవతా దృక్పథంతో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండలనే ఉదేశ్యం తో వారి కుమార్తె చదువుకు ఎటువంటి ఆటంకం కల్గకూడదనే ఉద్దేశ్యంతో హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వారు చెల్లించడం జరిగినది అని అన్నారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటూ ఆ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూ వారి జీవితాలలో వెలుగులు నింపడానికి నా వంతు సహాయ సహకారాలను అందిస్తున్నాను అని గాంధీ తెలియచేసారు.మంచిగా చదువుకొని ,మంచి భవిష్యత్తు ను ఏర్పరచుకొని ఉన్నత లో స్థిరపడలని విద్యార్థి ఉషారాణి ని ఆశీర్వదించారు. దీనికి విద్యార్థి కుటుంబ సభ్యులు స్పందిస్తూ కళాశాల బస్సు ఫీజు కొరకు ఆర్థిక సహాయాన్ని అందించిన హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వారికి, ఎమ్మెల్యే కు, కార్పొరేటర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, వాలి నాగేశ్వరరావు, మోజెస్, తిరుపతి, హోప్ ఆఫ్ హంగర్ సభ్యులు వెంకటేశ్వరావు రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి కార్మికులే పట్టుగొమ్మలు : ఎమ్మెల్యే వివేక్



కొంపల్లి, మేజర్న్యూస్ః "మేడే" దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డి.పోచంపల్లిలోని ఆల్కలీ మెటల్స్ యూనిట్-2 నందు బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్వర్యంలో నిర్వహించిన కార్మిక దినోత్సవ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కార్మిక జెండాను ఎగురువేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశాభివృద్ధికి కార్మికులే పట్టుకొమ్మలని, కార్మికులు లేని అభివృద్ధి శూన్యం అన్నారు. అనంతరం కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ గ్రంధాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిక్, ప్రధాన కార్యదర్శి బాల్ రాజ్, కార్మికులు వేణు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్టియు జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మే డే సందర్భంగా క్యాంపు కార్యాలయంలో కార్మికులు, నాయకులతో కలిసి బిఆర్ టీయు జెండాను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కార్మికుల హక్కుల సాధన కోసం రాజీ లేని పోరాటం చేస్తామని తెలిపా రు. శ్రమించే వాడే శ్రామికుడు, కర్మాగారాల్లో పని చేసే వాడే కార్మికుడు అన్నారు.1886లో చికాగో లో పని గంటలు తగ్గించాలని జరిగిన ఒక నిరసన ఊరేగింపు పై అమెరికా పోలీ సులు కాల్పులు జరిపారని తెలిపారు. కార్మి కులు నెత్తురు పారింది. నాటి అమరులను తల్చుకుంటూ ప్రతీ యేడు అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని చెప్పారు. ఆశ ,అంగన్వాడి, ఆర్పి లు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నారని కాంట్రాక్టు లేబర్స్ కి వేతనాల్లో జిఎస్టి పేరుతో జీతాలు తగ్గిస్తున్నారని, వాటర్ వర్క్స్ విభాగంలో పని చేసే కార్మికులకు సమాన పనికి వేతనా లు రావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్




కంటెస్టెడ్ సభ్యులు రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ చైర్మన్ గజ్జల నగేష్, బిఆర్ టియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభు ప్రభాకర్, వివిధ కంపెనీలో పనిచేసే కార్మిక సంఘం నాయకులు రవి,చారి, సురేష్ ,సంతోష్, సిరాజుద్దీన్, కార్మిక సంఘాల సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు అమినుద్దీన్ , డోలి రమేష్ శివకుమార్, భాగ్యానంద్, సుమన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల మేడే ర్యాలీ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మేడే దినాన్ని పురస్కరించుకొని జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులు నారాయణగూడ వైఎంసిఏ క్రాస్ రోడ్డు నుంచి రామ్ కోటి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పనికి తగ్గ వేతనం, సమయపాలన, కార్మిక హక్కులను గౌరవించాలంటూ నినదించారు. కార్మికులు ఐక్యతతో ఉంటే హక్కులు సాధించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సోమయ్య, సతీష్ చంద్ర, అర్జున్, శ్రీనివాస్ ,మధు, నరసయ్య, కామేష్ ,రామారావు తదితరులు పాల్గొన్నారు

## ఏఎస్ రావు నగర్‌లో ఘనంగా మేడే



కాప్రా, మేజర్ న్యూస్: ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఏఎస్ రావు నగర్ లో మేడే వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొత్త అంజిరెడ్డి, పాకాల రాజు, సుంకు శ్రీకాంత్ రెడ్డి, అల్లూరయ్య, అజీజ్, డివిజన్ టు ఎస్సీ సెల్, ప్రెసిడెంట్ తాడూరు అనిల్ కుమార్, భద్రగామ నర్సింహా, జమ్మిగడ్డ శ్రీనివాస్, సిహెచ్ బాలనరసింహ, యూత్ నాయకులు రవి,సాహెబ్, సలీమ్, రావ్ పాల్గొన్నారు.

### సఫిల్ గూడ చెరువులో గుర్రపు డెక్క పూర్తిగా తొలగించండి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సఫిల్ గూడ లేక్ లో మరో మారు గుర్రపు డెక్క పనులు చేపట్టాల ని కార్పొరేటర్ శ్రవణ్ అధికారులను కోరారు. జోనల్ కమిసినర్ రవికిరణ్ కి గతంలో ఇచ్చి న ఫిర్యాదు మేరకు గురువారం ఉన్నతధికా రులు ఈ చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ఈ చెరువులో గుర్రపు డెక్క తీసివేత మాత్రమే కాకుండా ఏపుగా పెరగకుండా మెయింటనె న్స్ టీం ఏర్పాటు చేయాలని, మురుగు నీటి శుద్ధికరణ చేయాలని కార్పొరేటర్ శ్రవణ్, అధికారులకు సూచించారు. దీనికి స్పందిం చిన అధికారులు మాట్లాడుతూ.. మెయింట నెన్స్‌కు ఇవ్వడానికి జోనల్ కమీషనర్ సిద్ధం గా ఉన్నారని, ఆసక్తి గలవారు తమకు నేరు గా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈలు నవీన్, వనజ, రమేష్, వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక దినోత్సవ సందర్భంగా జిహెచ్ఎంసి కార్మికులను సన్మానించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శ్రమ దోపిడీకి గురవుతున్న తరుణంలో కార్మికుల పోరాటంతోనే 8 గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. మేడే సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి కార్మికులకు శాలువా కప్పి సన్మానించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ వ్యవస్థ అయినా ముందుకు సాగాలంటే శ్రామికుని చెమట చిందించాల్సిందేనని.. వారి సేవలు గుర్తించి వారిని ప్రోత్సహించాలని... ప్రతి ఒక్కరిని గౌరవించాలని తెలిపారు.

# సన్నబియ్యం పంపిణీ చేసిన విజయ రెడ్డి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ కార్య క్రమాన్ని గురు వారం జూబ్లీహిల్స్ డివిజన్ ఫిల్మ్ నగర్ లో. ఖైరతాబాద్ డివిజన్ బిస్తీ వాడ ఏసీ గార్డ్స్ లో గల షాప్ నంబర్ 706 లో తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియాన్ని టి పి సి సి ప్రధాన కార్యదర్శి శ్రీమతి పి విజయ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షాప్ డీలర్ ఎం.ఏ. లతీక్ ( నాను బాయ్ ) మరియు లబ్ధిదారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ కాంతా చారి మెమోరియల్ అవార్డ్స్ ప్రదానం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ప్రాణాన్ని సైతం అగ్నికి ఆహుతి చేసి తెలంగాణ ఉద్యమానికి అగ్గిరాజేసిన తెలంగాణ తొలి అమరవీరుడు శ్రీకాంతాచారి అని, అతని త్యాగం వెలకట్టలేనిదని అతని త్యాగ ఫలితమే నేడు మన తెలంగాణ అని శాసనమండలి సభ్యులు మధుసూదనాచారి అన్నారు మల్లారెడ్డి గార్డెన్ లో జరిగిన శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు, తెలంగాణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక వహించిన విశ్వకర్మ ముద్దుబిడ్డ శ్రీకాంతాచారి అతడు మా జాతి రత్నం అని కొనియాడారు, ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన నింగి నేల మేము సైతం సభ్యులను ఆయన పేరుపేరునా అభినందించారు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస గౌడ్ మాట్లాడుతూ శ్రీకాంత్ చారి పేరున ఏదైనా ఒక స్మృతి వనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పహల్గాంలో ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య

## - కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్:జమ్మూకాశ్మీర్ పహల్గాంలో జరిగిన పాకిస్తాన్ ఉగ్రదాడి కి నిరసనగా బాషా, సద్దాం హుస్సేన్ ఆధ్వర్యంలో కేపీహెచ్బి కాలనీ 9 వ ఫేస్ నుండి ఫోరమ్ సర్కిల్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి కేపీహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు, ఎస్ ఎస్ ప్రాపర్టీస్ డైరెక్టర్ తాజుద్దీన్, స్థానిక విలేకరుల తో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్ పహల్గాం లో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని అన్నారు. ఉగ్రవాదుల దాడిలో 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం దారుణం అన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ప్రజలను స్మరించుకొని కొవ్వొత్తులు వెలిగించి వారికి ఘన నివాళులు అర్పించడం జరిగిందన్నారు. మానవత్వానికి మచ్చ తెచ్చే ఇలాంటి సంఘటనలను ఉపేక్షించేది లేదని అన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలను కోల్పోయిన వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని తెలియచేసారు.అనంతరం తాజుద్దీన్ మాట్లాడుతూ దేశ సమగ్రతను విచ్చిన్నం చేయడానికి కొంతమంది విచ్చిన్నకారులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలన్నారు. అమాయక పౌరులపై, ముఖ్యంగా పర్యాటకులపై దాడి చేయడం భయంకరమైనదని, క్షమించరానిదని అని అన్నారు. బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకుని అండగా నిలవాలని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం జేఎన్టీయూ హెచ్ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షులు ఎర్రవెల్లి జగన్ మాట్లాడుతూ ఉగ్రవాదులు దాడిని ఖండిస్తునామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఎలాంటి నిర్ణయమైన మేమంతా కట్టుబడి ఉంటామని అన్నారు. మరో సారి ఇలాంటివి పునరావృతం కాకుండా పాకిస్థాన్ ఉగ్రవాదులకు సరైన బుద్ది చెప్పాలని వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఒకవేల యుద్ధమే ప్రకటించిన విద్యార్థి నాయకులం అందరం కూడా భారతీయులుగా యుద్ధంలో పాల్గొంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు జీ ఎల్ ఎన్ రెడ్డి, ఆర్ కే చౌదరి, శ్రీకాంత్, విలేకరులు కిరణ్, క్రాంతి కుమార్, దుర్గ ప్రసాద్, మహేందర్, రమేష్ యాదవ్, కోటేష్, పలు హాస్టల్ లోని యువత, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

## ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ నేత చింతల రామచంద్రారెడ్డి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :దేశవ్యాప్తంగా జనగణన, కులగణనను చేపడతామని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రకటించడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి అన్నారు. ఈ మేరకు హిమాయత్ నగర్ లో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చింతల రామచంద్రరెడ్డి మాట్లాడుతూ.. తమను చూసి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. గతంలో యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు కుల గణన చేయలేదని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు దీపక్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల అభివృఎద్ధికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కృఎషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు వెంకటస్వామి, పందిర్ల ప్రసాద్, రాఘవ రెడ్డి, శ్రావణ్ యాదవ్, నర్సింగ్ ముదిరాజ్, వినయ్, విజయ్, నరహరి, శ్రీనివాస్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల దినోత్సవ వేడుకల్లో బాబా ఫసియుద్దీన్

ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్..అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా బిల్డింగ్ ఇతర నిర్మాణం విభాగం యూనియన్ (బోరబండ, మోతీనగర్ )వారి ఆద్వర్యంలో గురువారం నిర్వహించిన వేడుకల్లో బోరబండ డివిజన్ కార్పొరేటర్, నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్మికులు ఏర్పాటు చేసిన జెండాలను అవిష్కరించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శేషగిరి రావు, సీఐటీయు నేతలు వి.బాలు, కాంగ్రేస్ పార్టీ నాయకులు బాలరాజు గౌడ్, దేవేందర్, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులలో మొదటి స్థానం కార్మికులదే - సీఎన్.రెడ్డి




రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా డివిజన్ పరిధిలో పలు చోట్ల జరిగిన కార్యక్రమాలలో స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జండాలను ఆవిష్కరించారు. ఈ మేరకు రహ్మత్‌నగర్ చౌరస్తా, కార్మికనగర్ ఆటో స్టాండ్‌లు అలాగే గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కంట్రాక్టర్ అసోసియేషన్ వారి ఆద్వర్యంలో జరిగిన కార్మికుల దినోత్సవ వేడుకల్లో సీఎన్.రెడ్డి జెండాలను ఎగురవేసిన అనంతరం కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు భారతదేశానికి ఒక వరంగా నిలుస్తున్నారు. దేశంలో ఎక్కడ అభివృద్ధి పనులు జరగాలన్న మనకు ముందుగా గుర్తుచ్చేది కార్మికులు మాత్రమే అని గుర్తు చేస్తు ప్రాజెక్టులు, రోడ్లు, ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన భవనాలు చూస్తున్నామంటే అది కార్మికులు చేసిన కృషి ఫలితమే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో కార్మిక సంఘాల నేతలు, కార్మికులు, సెంట్రింగ్ కంట్రాక్టర్స్ అసోసియోషన్ కమిటీ అధ్యక్ష్యులు అహ్మద్, సభ్యులు ముజీబ్, శ్రీను, కోఠి, శివాజి, వెంకటేష్ , ఫారుఖ్, యాదగిరి, ఇబ్రహీం, రమేష్ నాయక్, స్థానిక కాంగ్రేస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# గోల్కొండ జోన్‌లో పదవ తరగతి పరీక్షలో 80.4శాతం

## ఉత్తీర్ణత-డిప్యూటీ ఈ.ఓ. రమణరాజు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః పదవ తరగతి వార్షిక పరీక్షలో గోల్కొండ జోన్ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలనుంచి మొత్తం 1230 మంది విద్యార్థిని,విద్యార్థులు పరీక్ష రాయగా, వారిలో 989 మంది ఉత్తీర్ణులయ్యారని, గోల్కొండ జోన్‌లో 80.4 శాతం ఉత్తీర్ణత శాతాన్ని సాధించి, తమ సత్తాను విద్యార్థులు చాటిచెప్పారని గోల్కొండ జోన్ డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ రమణరాజు తెలిపారు. ఈ పరీక్షలో ముస్తయిద్‌పురా జి.ఏ.జడ్. ఇంగ్లీషు మీడియం స్కూల్‌నుంచి టాపర్‌గా పి. దత్తాత్రేయ ఏకంగా 531/600 అత్యధిక మార్కులను సాధించినట్లు,అతన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు,టీచర్లు ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించి, మిఠాయి తినిపించడం జరిగిందని రమణ రాజు పేర్కొన్నారు. తమ జోన్ పరిధిలోని పలు స్కూల్‌లో వంద శాతం ఉత్తీర్ణత శాతాన్ని సాధించడం జరిగిందని,తమ జోన్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,పిల్లల తల్లిదండ్రుల సహకారంతో తమ జోన్‌లో 80.4 శాతం ఉత్తీర్ణతను సాధించడం జరిగిందని, ఉత్తమ ఫలితాలను సాధించడంలో ఎంతో కృషి చేసిన వారందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు రమణ రాజు తెలిపారు.

## మే డే సందర్భంగా కార్మిక జెండాను ఎగురవేసిన 1104 యూనియన్ బేగంబజార్ డివిజన్ అధ్యక్షులు రషీద్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః మే డేను పురస్కరించుకుని గురువారం ఉదయంం బేగంజార్ తోప్‌ఖానాలోని టిజిఎస్‌పిడిసిఎల్ బేగంబజార్ డివిజన్ కార్యాలయం ప్రాంగణంలో 1104 యూనియన్ బేగంబజార్ డివిజన్ అధ్యక్షులు రషీద్,కార్యదర్శి నర్సింహా నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ సుక్యా,కోశాధికారి మల్లికార్జున్‌ల ఆధ్వర్యంలో ఘనంగా మే డే ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు రషీద్ ప్రత్యేకంగా కార్మిక జెండాను ఏగురవేసి, కార్మికులందరికి మే డే శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు రమాకాంత్,వాచ్య నాయక్,ధన్‌రాజ్,శ్రీనివాస్,పర్వతాలు,లక్ష్మినారాయణ,సురేష్‌సింగ్,దినేష్ సింగ్,కిరన్‌కుమార్,మహేందర్,గణేష్,టి. శ్రీను,మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికి మిఠాయిలు పంచారు.

# 'ఆధునికాంధ్ర సాహిత్యంలో సంస్కరణ కవిత్వం' జనువాడ పరిశోధన గ్రంథం!



ముషీరాబాద్/ రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ 'ఆధునికాంధ్ర సాహిత్యంలో సంస్కరణ కవిత్వం' -డాక్టర్ జనువాడ రామస్వామి రాసిన సిద్ధాంత గ్రంథం.1996 ఓయూ నుండి సిద్ధాంతపరిశోధనకు పీహెచ్‌డీ పట్టాసాధించాడు డా.జనువాడ.ఈ పరిశోధన నేడు పుస్తకరూపంలో మన ముందుకు వచ్చింది. 11అధ్యాయాలు ఉండగా 9అధ్యాయాల్లో పరిశోధనకు సంబంధించిన విస్తృత వివరణ ఉంటుంది .సంస్కరణస్వరూప స్వభావాలు, ఆధునికాంధ్ర సాహిత్యంలో సంస్కరణలు, ఆధునిక కవిత్వంలో సంస్కరణ, పునరుజ్జీవన సంస్కరణ స్వాతంత్రోద్యమాలు,నవయుగ నిర్మాత వీరేశలింగం,గురజాడ మానవతావాదం,రాయప్రోలు,జాషువా,గాంధేయ తత్త్వప్రభావము వివిధకవులు...అధ్యాయాల శీర్షికలు.తెలుగులో ఎంఎ పీహెచ్‌డీ తో పాటు ఎంఎజ్యోతిష్యం పూర్తిచేసారు జనువాడ.రామస్వామి 16పుస్తకాలు వెలువరించారు. వీరి ముఖ్యంగా పద్యకవి.శతక కవి. చిలుకూరు బాలాజీపై 7 శతకాలను వివిధ శీర్షికలతో రాసారు.కవిత్వం, విమర్శ మిగిలిన గ్రంథాలు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మొయినాబాద్ మండలం చిలుకూరు జనువాడ నివాసం. భువనభారతీ భూషణ్,సాహితీసేవారత్న బిరుదులు వీరిని వరించాయి. ప్రభుత్వ సంస్థలతోపాటు పలు కళాసాహితీసంస్థలు జనువాడను ఆత్మీయంగా సత్కరించి పలు పురస్కారాలతో సత్కరించాయి.268పేజీల్లో జనువాడ రామస్వామి పరిశోధన పుస్తకంగా వెలువడింది!

# నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది




సీతాఫలమండి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆహార భద్రత కార్డు కలిగిన పేద కుటుంబాలకు సన్నబియ్యం పంపినీ చేయడం వరం లాంటిదని కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు ఇంచార్జ్ ఆదం సంతోష్ పేర్కొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గములో గురువారం నిరుపేద కుటుంబాలకు సన్నబియ్యం పంపినీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో తీసుకువచ్చిన సన్నబియ్యం పథకం ఎంతో చేయూత ఇస్తుందని, రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబంలోని సభ్యులకి ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున పంపిణీ చేయడం వలన లబ్దిదారులు ఎవరు తినేవారు కాదని అది గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై భారం పడినప్పటికీ సన్నబియ్యం

### సన్న బియ్యంతో వండిన అన్నం తిన్న ఆదం సంతోష్ కుమార్



పంపినీ చేయడానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. పేదలకు సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ బౌద్ధనగర్ డివిజన్ సంజీవ పురంలో సన్నబియ్యం వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు సన్నబియ్యం పథకంపై వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో షకీల్ కాన్, డివిజన్ అధ్యక్షులు అనిల్, బ్రహ్మాజీ, అభిషేక్, రవి, జలందర్ రెడ్డి, కిషోర్ యాదవ్, రవి శంకర్, వహీద్, చక్రి, హరి, ప్రభాకర్, రాధ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి

**-ఆధైర్యం వద్దు... రానున్నది బిఆర్ఎస్ రాజ్యమే.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**-కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : టిఆర్ఎస్ కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడవలసిన అవసరం లేదని.. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని కూకట్ పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ కి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎంఏ.ఖదీర్..ఖలీమ్ భాయ్.. ఆసిఫ్, బాబా ఖలీం, షాజీర్ , యాసిన్ అహ్మద్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుగారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పనితీరుతో ప్రజలు విసిగెత్తిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వసనీయత కోల్పోయిందని అన్నారు.. గత 10 ఏళ్ల లో కేసీఆర్ చేసిన అభివృద్ధి తప్ప ఒక్క మంచి కార్యక్రమం పూనుకున్నది లేదని అన్నారు. అందుకనే తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి చెందుతుందని ఆశాభావంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరామని తెలిపారు..ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది : డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : దేశ నిర్మాణంలో కీలక భూమికలైన కార్మికులు, వారి శ్రమను, శక్తిని ప్రతి ఒక్కరం గుర్తించి, గౌరవించాల్సిన అవసరం ఉంది అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలాజీ నగర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరయ్యారు. అనంతరం పారిశుద్ధ కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావం ఏ ఒక్క దేశం, సంఘటనకో పరిమితం కాదు.. శ్రమ దోపిడీని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికుల్లో స్ఫూర్తిని రగిలిస్తూ వేసిన ముందడుగే ' మేడే ' అని అన్నారు. జిహెచ్ఎంసి కార్మికుల శ్రమ చాల గొప్పదని, ఉదయం లేచి రోడ్లు ఊడవడం లాంటి అనేక పనుల్లో శ్రామికుల శ్రమను గుర్తించాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, వారికి సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని అన్నారు. శ్రమకి తగిన గౌరవం లభించాలి. వృద్ధి లక్ష్యాల్లో కార్మికుల పాత్ర ఎనలేనిది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి తగిన ప్రాధాన్యం ఇస్తుందని వారి సమస్యలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్మికులు దేశ నిర్మాణంలో మేలిమి కఠిన శ్రమతో తమ వంతు పాత్రను నిబద్ధతతో పోషిస్తున్నారు. అయితే, ఈ రోజుల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలను తగిన వేతనాలు, భద్రత, న్యాయమైన ఉద్యోగ ప్రమాణాలు ఇవ్వడం మా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు, వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుంది. కార్మికుల హక్కులు కాపాడేందుకు ప్రతి స్థాయిలో పోరాడతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు, యూత్ నాయకులు జహంగీర్, సీనియర్ మహిళా నాయకురాళ్లు స్వరూప గౌడ్, బండి సుధ, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్, పవన్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

### కుషాయిగూడ గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి



కాప్రా, మేజర్ న్యూస్: కుషాయిగూడ గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ గురువారం కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా కుషాయిగూడలోని పలు వీదులల్లో సీసీ రోడ్లు, డ్రైనేజ్, కరెంట్ పోల్స్, లైట్లు, బోర్ల మరమ్మతు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి పనగట్ల చక్రపాణి గౌడ్, కొడకండ్ల యాదయ్య, చిత్తుల కిషోర్ గౌడ్, చల్లా వెంకటేష్, చిందం బాలన ర్సింహ వంశరాజ్, రాంగిరి వార్ నర్సింగ్ రావు, సారా శ్రీధర్ ముదిరాజ్, బన్నాపురం భాస్కర్, ఎల్ సిటీ రాజు ముదిరాజ్, క్రాంతి, మణి కిరణ్, లవణం శ్రీనివాస్, దినేష్, అనిల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో...ఘనంగా మేడే వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మౌలాలిలో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. మౌలా లి డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్ గూడ చౌర స్తాలో బీఆర్ ఎస్ అనుబంధ కార్మిక సంఘం బీఆర్ టీయు జెండాను నాయకులు ఎగుర వేసి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకా రులు మోనార్ భాగ్యానంద్ రావు, తోట నాగే శ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు అమీనుద్దీ న్, జోగు శ్రీనివాస్, గౌలీకర్ దినేష్, బాల్ రెడ్డి, సంతోష్ నాయుడు, నవాబ్, సాబేర్, కాశీనా థ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి రామాలయంలో గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ వెండి తొడుగు ద్వారమును ప్రారంభించారు.. ఈ సందర్భంగా దాతలు రాధాకృష్ణమూర్తి, ఝాన్సీ భాయ్ దంపతులను అభినందించారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, ఈవో ఆంజనేయులు, మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు, పగుడాల బాబురావు, చైర్మన్ తులసీరావ్, ప్రభాకర్ గౌడ్ ఆలయ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మే డే సందర్భంగా జిహెచ్ఎంసి కార్మికులను సన్మానించిన ప్రేమ కుమార్




కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఐక్య పోరాటాలతో ఏదైనా సాధించవచ్చని పలుమార్లు కార్మికులు నిరూపించారని కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ వద్ద జిహెచ్ఎంసి కార్మికులను శాలువాతో సత్కరించి బహుమతులు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రాణాలు సైతం తృణప్రాయంగా త్యాజించడం కార్మిక వర్గ పోరాటానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి కార్మికులకు నెల వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ జనరల్ సెక్రటరీ మండలి దయాకర్, జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వరరావు ,వేముల మహేష్ ,కలిగినీడి ప్రసాద్ , అడబాల షణ్ముఖ , పాదం సూర్య ,పసుపులేటి ప్రసాద్ , పులగం సుబ్బు , గుణశేఖర్ , నవీన్ ,మారుతి, ఆత్మూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సీజీఎం రవీందర్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు

**పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎండి అశోక్ రెడ్డి**




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జలమండలి ట్రాన్స్మిషన్ చీఫ్ జనరల్ మేనేజర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ... జలమండలి క్రికెట్ జట్టు కెప్టెన్ గా ఉన్న రవీందర్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా . ఏప్రిల్ 30 బుధవారం రోజున ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి ఇంజనీర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువా, మెమోంటోలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరైన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఐఏఎస్ రవీందర్ రెడ్డి సేవలను ప్రశంసించారు. పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో సమయం గడపాలని, జీవితం హాయిగా గడవాలని ఎండీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్ డైరెక్టర్లు ప్రవీణ్ కుమార్, అమరేందర్ రెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్లు సుదర్శన్, శ్రీధర్ లతో పాటు సీజీఎమ్‌లు, జీఎమ్‌లు, ఇంజనీర్ల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏ దేశ అభివృద్ధికైనా శ్రామికులే పట్టుగొమ్మలు : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : దేశ నిర్మాణంలో ప్రతీ కార్మికుడి కష్టం, చెమట చుక్కలు ఉన్నాయని, ఏ దేశ అభివృాఎద్ధికైనా శ్రామికులే పట్టుగొమ్మలు అని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. గురువారం మేడే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని ఈస్ట్ కోస్ట్ మాగ్నెట్స్ ప్రైవేట్ లిమిటెడ్, వసుధ ఫార్మా, ఆంధ్ర పాలిమర్స్ పరిశ్రమలలో నిర్వహించిన వేడుకలకు కార్మిక నాయకులు, స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్ కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కార్మిక విభాగం జెండాను ఎగురవేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం, తమ కుటుంబం కోసం కార్మికులు సాధించిన విజయాలు సహకారం మరిచిపోలేనిద న్నారు. కార్మికులు న్యాయమైన వేతనాలు, సురక్షితమైన పని పరిస్థితులు, శ్రమలో గౌరవం వంటివి పొందేందుకు ఎన్నో ఏళ్లుగా పోరాటం చేశారని అన్నారు. అనంతరం ఈస్ట్ కోస్ట్ మాగ్నెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నందు, వసుధ ఫార్మా యూనిట్ -1 నందు, ఆంధ్రా పాలిమర్స్ నందు నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెక్రటరీ ఎం.శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు డి.అశోక్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసంజిత్ మండల్, జాయింట్ సెక్రటరీ దుర్గా ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ మోహన్ కృాఎష్ణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రవీణ్, ట్రెజరర్ సత్యనారాయణ రాజు, ప్రధాన కార్యదర్శి డి.రసూల్, ఉపాధ్యక్షులు డిఎంసి రమేష్, జాయింట్ సెక్రటరీ పి.రవి కిరణ్, ఆర్గనైజర్ డి. జోగ రావు, ట్రెజరర్ ఎన్.శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, మాజీ గ్రంధాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, యేసు, నదీమ్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి నల్లచెరువు పట్టా భూముల్లో మట్టి త్వవకాలను నిలిపివేయాలి

- హైడ్రాకు రాష్ట్ర హైకోర్టు ఆదేశం
- నష్టపరిహారం చెల్లించకుండా హైడ్రా పనులా..?
- చెరువులో ప్రభుత్వ భూమి 7.38 ఎకరాలే..!!
- హైకోర్టు ఆదేశించినా కొనసాగుతున్న పనులు
- పరిహారం ఏ రూపంలో ఇస్తారో స్పష్టం చేయాలి.
- పనులను కొనసాగిస్తే హైకోర్టును ఆశ్రయించక తప్పదు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని నల్ల చెరువు ఎఫ్ టి ఎల్ పరిధి లోని భూమిపై యాజమాన్య హక్కులు కలిగిన పట్టాదారులకు నష్టపరి హారం చెల్లించకుండా చేపడుతున్న పనులను నిలిపివేయాలని హైడ్రాకు రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కూకట్ పల్లి గ్రామ సర్వేనెంబరు 27 నుంచి 80 వరకు పట్టా భూములు ఉన్నాయి. 7.38 ఎక రాలు ప్రభుత్వ భూమి కాగా మిగతాది పట్టా భూముల్లో నల్ల చెరువు ఎఫ్ టి ఎల్ విస్తరించి ఉంది. చెరువు చుట్టుపక్కల ఉన్న 22 ఎకరాల పట్టాభూమి అనాదిగా పూర్తి యాజమాన్యవు (వ్యవసాయ పట్టా) హక్కులతో రైతులు వ్యవసాయం, అనుబంధ పాడి, కూరగాయాలు సాగు చేసుకుంటూ భూములను జీవనోపాధిగా మార్చుకున్నారు. అర్బనైజేషన్లో భాగంగా కూకట్ పల్లి ప్రాంతం కాంక్రీట్ జింగిలగా మారడంతో వ్యవసాయం కనుమరుగైనా పాడి కోసం గెదెలు, ఆవుల షెడ్లు, పాకలు వేసుకుని భూమిని కాపాడుకుంటు వస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటీవల నల్ల చెరువును అభివృా ఎద్ధి చేయడానికి హైడ్రా అధికారులు శ్రీకారం చుట్టారు. ఎఫ్ టి ఎల్ పరిధిని శాస్త్రీయబద్ధంగా నిర్ధారించడంతోపాటు భూములకు చట్టబద్ధంగా నష్టపరిహారం అందించాలని పలుమార్లు హైడ్రా అధికారులను కలిసి విన్నవించారు. అయినా పట్టించుకోకుండా పట్టా భూముల్లో గత కొద్ది రోజులుగా హైడ్రా అధికారులు మట్టి తీసే పనులు చేపడుతున్నారు. సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారం పట్టా భూములు ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉన్నా నష్టపరిహారం చెల్లించాల్సిందేనన్న స్పష్టమైన విధానం ఉన్న అందుకు విరుద్ధంగా హైడ్రా వ్యవహరిస్తుండటంతో బాధిత పట్టాదారులు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ అంశంపై పూర్తి విచారణ జరిపిన రాష్ట్ర హైకోర్టు పట్టాదారుల భూముల్లో చేపడుతున్న మట్టి తవ్వకాలను నిలిపివేయాలని, నాట్ టూ ఇంటర్ ఫియర్ అని హైడ్రాను ఆదేశిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఆదేశించినా కొనసాగుతున్న పనులు పట్టాభూముల్లో చెరువు పూడికతీత పేరుతో హైడ్రా చేపడుతున్న తవ్వకాలను నిలిపివేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినా అధికారులు అవేమి పట్టించుకోకుండా పోలీసుల పహార మధ్య పనులు చేస్తున్న పట్టా దారులు ఆరోపించారు.

హైడ్రా అధికా రులకు హైకోర్టు ఉత్తర్వుల కాపీని అందజే యం జరిగిందని కాని పట్టించుకోకుండా తమ భూముల్లో పనులు చేపడుతున్నారని వాపోయారు. పనులను నిలిపివేసి తమకు పరిహారం ఏరూపంలో ఇస్తారో స్పష్టం చేసిన తరువాత అభివృాఎద్ధి పనులు చేసుకు ంటే తమకు అభ్యంతరం లేదని వారు స్పష్టం చేశా రు. కోర్టు ఆదేశాలను ధిక్కరించి పనులను ఇలాగే కొనసాగిస్తే మరోసారి హైకోర్టును ఆశ్రయించాల్సి ఉంటుందని పట్టాదారులు హెచ్చరించారు.

# హైడ్రా అధికారులతో కలిసి చెరువుల సుందరీకరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



చందానగర్,మేజర్ న్యూస్ : చెరువుల ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియపూర్ డివిజన్ పరిధిలోని గుర్నాథమ్ చెరువు,మాదాపూర్ డివిజన్ పరిధిలోని తమ్మిడి కుంట చెరువుల సుందరీకరణ పనులను హైడ్రా అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ది లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న చెరువుల సుందరీకరణ పనులు, చెరువు కట్ట బలోపేతం, వాకింగ్ ట్రాక్ వంటి పనులను చేపడుతామన్నారు.చెరువులు కబ్జాలకు గురికాకుండా సంరక్షిస్తామన్నారు. మల్లిగవాడ్ ఫౌండేషన్ సేవలు అభినందనియమని అన్నారు. సమాజ హితం కోసం ఐటీ కంపెనీ ముందుకు రావడం చాలా గర్వించదగ్గ విషయమని సాఫ్ట్ వేర్ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. చెరువు సుందరీకరణ, అభివృాఎద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో హైడ్రా డీఈలు నాగరాజు, మోహన్ , హైడ్రా టెక్నికల్ కన్సల్టెన్సీ యూనిస్ మరియు సిబ్బంది నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జలమండలికి ఉత్తమ యాజమాన్య అవార్డు

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎండి అశోక్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జలమండలికి అవార్డుల పరంపర కొనసాగుతోంది. ఇప్పటికే వరల్డ్ వాటర్ అవార్డు, ఉత్తమ ఎస్టీపీ లాంటి వాటిని గెలుచుకోగా.. తాజాగా మరొక అవార్డును తన ఖాతాలో వేసుకుంది. తమ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తీసుకుంటున్న చర్యలు, మంచి పారిశ్రామిక సంబంధాలకు గానూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ యాజమాన్య పురస్కారాన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రకటించింది.ఈ అవార్డును జలమండలి ఎండీ అశోక్ రెడ్డి రవీంద్ర భారతిలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా గురువారం అందుకున్నారు. ప్రభుత్వ విభాగాల్లో జలమండలికి మాత్రమే ఈ అవార్డు దక్కడం విశేషం.

**కార్మికుల భద్రతకు పెద్దపీట:** బోర్డు పరిధిలో పనిచేసే కార్మికుల భద్రతకు జలమండలి పెద్దపీట వేస్తోంది. పని ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా చూస్తోంది. విధులు నిర్వర్తించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు అన్ని డివిజన్లలో భద్రతా వారోత్సవాలు ఏటా నిర్వహిస్తోంది. పారిశుధ్య పనుల్లో ఎస్వోపీ (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) గైడ్ లైన్స్ అమలుపై, భద్రతా పరికరాల పనితీరు, వాటిని ఉపయోగించే విధానం, మురుగు నీటి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు విధి నిర్వహణలో ఏదైనా ప్రమాదం సంభవించినపుడు చేసే ప్రథమ చికిత్స వంటి అంశాలపై కార్మికులు, సిబ్బందికి అవగాహన కల్పిస్తారు. అంతేకాకుండా కార్మికుల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డులను సైతం జారీ చేసి ఆర్నెళ్లకోసారి ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తుంది.ఈ అవార్డు ప్రదాన కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ఉన్నతాధికారులు, ఉగ్యోగులు పాల్గొన్నారు.

# ఎన్జీఓస్‌కాలనీలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి శంఖుస్థాపన

## పాల్గొన్న యం.పి ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే దేవిరెడ్డి, కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రె డ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్.జి.ఓస్ కాలనీ లైబ్రరీ గ్రౌండ్‌లో కోటి 95 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గ్రంథాలయ భవన సముదాయానికి ఎంపి ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డిలు ఎన్జీఓస్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న గ్రంథాలయ నూతన భవనం నిర్మాణం కోసం పనులు ప్రారంభం కావడం పట్ల కాలనీల వాసులు సంతోషం వ్యక్తం చేస్తు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ శంఖుస్థాపన కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు పంపన వెంకటేశ్వర్‌రావు, వేముల జైపాల్‌రెడ్డి, వర్దని, సోమయాజులు, రిటైర్డ్ లైబ్రేరియన్ వీరప్ప, గ్రంథ పాలకురాలు ఎన్. పద్మ, బిఆర్ఎస్ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అద్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు చింతల రవికుమార్, బిజెపి నాయకులు శరత్‌కుమార్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నిస్సాన్ మోటార్ ఇండియా..
# న్యూ నిస్సాన్ మాగ్నైట్ 99,000 పైగా యూనిట్లను విక్రయించింది




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: దేశీయ ఆటో పరిశ్రమ అనేక ప్రతికూలతలు ఎదుర్కొన్నప్పటికీ నిస్సాన్ మోటార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఎన్ఎమ్ఐపిఎల్) భారతదేశం లో స్థిరమైన వృద్ధిని కొనసాగించింది.నిస్సాన్ దేశీయ వ్యాపార ప్రణాళికలో కీలక స్తంభంగా కంపెనీ యొక్క ప్రపంచ ఎగుమతి కార్యకలాపాలలో కీలక భాగంగా ఉన్న న్యూ నిస్సాన్ మాగ్నైట్ నిరంతర విజయంతో ఈ సంవత్సరం గుర్తించబడింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 2024 అక్టోబర్ లో ప్రవేశపెట్టిన నిస్సాన్ మాగ్నైట్ నేతృత్వంలో మొత్తం దేశీయ వాల్యూమ్ 28,000 పైగా యూనిట్లను నమోదు చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ కన్సాలిడేటెడ్ అమ్మకాలు 99,000 పైగా యూనిట్లకు చేరుకున్నాయి. నిస్సాన్ మాగ్నైట్ నిరంతర విజయంతో నిస్సాన్ కు భారత్ బలమైన మూలస్తంభంగా నిలిచిందని ఏఎంఐఈవో రీజియన్ బిజినెస్ ట్రాన్స్ ఫర్మేషన్ డివిజనల్ వైస్ ప్రెసిడెంట్,నిస్సాన్ ఇండియా ఆపరేషన్స్ ప్రెసిడెంట్ ఫ్రాంక్ టోర్రెస్ అన్నారు. పాపులర్ న్యూ నిస్సాన్ మాగ్నైట్ 2017-18 ఆర్థిక సంవత్సరం నుండి 99,000పైగా యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది.కొత్త నిస్సాన్ మాగ్నైట్ ఎగుమతి ఈ సంవత్సరం ఎల్వెద్ది మార్కెట్లతో సహా 65 అంతర్జాతీయ భౌగోళిక ప్రాంతాలకు విస్తరించింది. పునర్నిర్మాణం గురించి ఆయన మాట్లాడుతూ, ప్రపంచ కల్లోలం ఉన్నప్పటికీ, దేశీయ ఎగుమతి మార్కెట్లలో బలమైన అమ్మకాల వృద్ధితో మా మధ్యకాలిక ప్రణాళికలో భారతదేశం ఒక ప్రత్యేకమైన కేసుగా ఉందని హైలైట్ చేయడం చాలా ముఖ్యం. మా వార్షిక అమ్మకాల ఫలితాలు మా నిబద్ధతను బలపరుస్తాయి-మేము ఇక్కడ ఉండటానికి ఉన్నాము,నిష్క్రమించడానికి కాదు.మా భవిష్యత్తు ప్రణాళికలు ఉత్పత్తి పైప్లైన్ చెక్కుచెదరకుండా ఉన్నాయని నేను మీకు భరోసా ఇస్తున్నాను. ఈ తాజా ప్రకటన నిస్సాన్ యొక్క కొనసాగుతున్న టర్నరౌండ్ ప్రయత్నాలకు అనుగుణంగా ఉంటుంది, ఇది నిర్వహణ ఖర్చులను తగ్గించడం, పోటీతత్వాన్ని పెంచడం భవిష్యత్తు ఉత్పత్తులను సకాలంలో డెలివరీ చేయడం ద్వారా మా భవిష్యత్తును సురక్షితంగా ఉంచడంపై దృష్టి పెడుతుంది. అదే సమయంలో, ఈ చర్యలు నగదు ప్రవాహాన్ని రక్షించడంలో మాకు సహాయపడతాయి, కొత్త మోడళ్లలో పెట్టుబడుల ను కొనసాగించడానికి అనుమతిస్తాయన్నారు. . నిస్సాన్ యొక్క ప్రకటిత భారత ఉత్పత్తి దూకుడు చెక్కుచెదరకుండా ఉంది, ఇందులో 1 సరికొత్త బి-ఎమ్ పివి 2 కొత్త సి-ఎస్ యూవీలను ప్రవేశపెట్టే ప్రణాళిక కూడా ఉంది. మా వన్ కార్, వన్ వరల్డ్ ప్లాన్ ప్రకారం ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు వాహనాలను ఎగుమతి చేయడానికి మా ప్రణాళికలను కొనసాగిస్తాము. గ్లోబల్ టర్నరౌండ్ చర్యల్లో భాగంగా చెన్నై జెవి ప్లాంట్లో వాటాను అలయన్స్ భాగస్వామికి విక్రయించడం ద్వారా వృద్ధి, చురుకుదనం లాభదాయకతను లక్ష్యంగా చేసుకుని తన భారత కార్యకలాపాలను పునర్నిర్మించింది. మిడ్ టర్మ్ బిజినెస్ ప్లాన్ కింద ప్రకటించిన మా ప్రొడక్ట్ పైప్లైన్ చెక్కుచెదరకుండా ఉంది.హెచ్1 2025 చివరి నాటికి పూర్తవుతుందని భావిస్తున్నారు. నిస్సాన్ మోటార్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ వత్స మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆటో పరిశ్రమకు సవాలుగా ఉంది. అయినప్పటికీ, కొత్త మాగ్నైట్ బి-ఎస్ యూవీ వినియోగదారులలో బలమైన ఫేవరెట్ గా ఉందని నిరూపించింది. మా డీలర్ షిప్ నెట్ వర్క్ యొక్క నిరంతర విస్తరణ ప్రాప్యత కస్టమర్ సేవను మెరుగుపరచడంలో నిబద్ధతను ప్రతిబింబిస్తుంది అన్నారు. 7-సీటర్ బి-ఎంపివి ,5-సీటర్ సి-ఎస్ యువి యొక్క చేర్పులతో, అద్భుతమైన ఉత్పత్తి పోర్ట్ ఫోలియోను అందించడం కస్టమర్ అనుభవాన్ని పెంచడానికి మా డీలర్ నెట్ వర్క్ను మరింత విస్తరించడంపై మేము దృష్టి సారించాము. ఏప్రిల్ 2025 నుండి నిస్సాన్ మాగ్నైట్ ధరను 3% వరకు పెంచుతున్న ట్లు ప్రకటించింది. పెరుగుతున్న ఇన్ పుట్ ఖర్చులు, నిర్వహణ ఖర్చులను పూడ్చుకోవడానికి ఈ ధరల పెంపు ఉంటుంది. నిస్సాన్ మాగ్నైట్ తన విభాగంలో నిలకడగా మంచి పనితీరును కనబరుస్తోంది.

## క్షేత్రస్థాయిలో పాదయాత్ర చేసి సమస్యలు పరిష్కరిస్తా పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా, శిల్ప బృందావన్, మహంకాళి నగర్, ఛత్రపతి శివాజీ నగర్ కాలనీల లో పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని అన్నారు. అదేవిధంగా కాలనీ లో వరద నీటి కాల్వ ,డ్రైనేజి వ్యవస్థ ను మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని ఎమ్మెల్యే గాంధీ గారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు ఈ రోజు కాలనీ లో పాదయాత్ర చేయడం జరిగినది అని అన్నారు. వరద నీటి కాల్వ ఔట్ లెట్ లో పెరుకపోయిన చెత్త చెదారం తీసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, ఓపెన్ నాలలో వరద నీటి కాల్వ లో పూడికతీత పనులు త్వరితగతిన చేపట్టి రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని అధికారులకు సూచించారూ. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు వరద ముంపు కు గురికాకుండా ఇప్పటినుంచే తక్షణ చర్యలు చేపట్టాలని, చెత్త చెదారం తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడలని అన్నారు. వరద నీటి కాల్వ లో మురుగు నీరు కలవకుండా ప్రత్యేకంగా మురుగు నీటి వ్యవస్థను ఏర్పాటు చేసి అవసరమున్న చోట డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణము చేపట్టాలని అధికారులకు తెలియచేసారు. అదేవిధంగా కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని అన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు



అందుబాటులో కి తీసుకువస్తామని అన్నారు. డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని, పొంగుతున్న మ్యాన్ హోల్ ల వద్ద పునరుద్ధరణ చేస్తామని, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన అన్నారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి గాని కార్పొరేటర్ దృష్టికి గాని తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కూకట్ పల్లి సర్కిల్ ఏఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, జలమండలి అధికారులు మేనేజర్ ఝాన్సీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ముక్తేవిభారతి రచనలపై చక్కటి వ్యాసాలు



డా.ముక్తేవి భారతి కృష్ణా జుల్లా పెడన లో 1941లొ జన్మించారు.క థా సంపుటాలు 10; సాంఘిక నవలలు-9 ; ప్రబంద నవలలు-10; మోనోగ్రాఫులు-7 ;వ్యాస సంక్షలనాలు 5 ;వివిధ పత్రికల్లో కాలమ్ లను ( శీర్షిక)లు నిర్వహించారు.ముక్తేవి భారతి రచనలపై వంశీ ఆర్ట్ దియే టర్స్ స్వర్ణోత్సవ ప్రచురణగా సమీక్షా వ్యాసాలు పుస్తకంగా వెలువడింది.డాక్టర్ తెన్నేటి సుధాదేవి ; జ్యోతి వలభోజు సంకలన కర్తలుగా వ్యవహరించారు 60 పేజీల ఈ పుస్తకంలో 6 వ్యాసాలు ఉన్నాయి.ముక్తేవిభారతి పౌరాణిక నవలలు-పై సమీక్ష హనుమంత రావు రాశారు. పత్రికల్లో నిర్వహించిన శీర్షికలపై డాక్టర్.సి.మృణాలిని; జీవిత చరిత్రలపై డాక్టర్.సి.భవానిదేవి; వ్యాసాలపై డాక్టర్ వెలుదండ నిత్యానందారావు ;ఆచార్య ఫణీంద్ర ; డాక్టర్ గురజాడశోభా పెరిమిదేవి రాసిన వ్యాసాలు ఉన్నాయి. డాక్టర్ ముక్తేవి భారతి సాహిత్యాన్ని ఈ చిరు పుస్తకం మనకు పరిచయసం చేస్తుంది:

**ముషీరాబాద్/ రవీందభ్రారతి మేజర్ న్యూస్**

## పదవ తరగతి ఫలితాలలో లోటస్ ల్యాప్ విద్యార్థుల విజయ భేరి

**లోటస్‌ల్యాప్‌లో ప్రతి విద్యార్థి విజేత**

**క్రమ శిక్షణ, విలువలతో కూడిన విద్యా విధానం లోటస్ ల్యాప్ సొంతం**

**లోటస్ ల్యాప్ విద్యా సంస్థల చైర్మన్ ఎ. శ్రీనివాస్‌రెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణలో బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ వనస్థలిపురం, హయత్‌నగర్, కమలానగర్ విధ్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. జి. కార్తిక వర్దని, డి. సాయి వర్షిత 587 మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. జి. లావణ్యరెడ్డి, 586, కె. జాయిస్ బ్లెస్సీ 584, డి. అశ్రితారెడ్డి 583, హవిషా 583, టి, గీతామాధురి, 581, హుదా అనుమ్ 580 మార్కులతో ఉత్తమ ఫలితాలను సాధించారు. పరీక్షకు హాజరైన 136 మంది విధ్యార్థులలో 30 మంది విధ్యార్థులు 90 శాతంకు పైగా మార్కులు సాధించగా, 84 మంది విధ్యార్థులు 80 శాతం పైగా మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలను సాదించిన విధ్యార్థినీ, విధ్యార్థులను పాఠశాల చైర్మన్ ఎ. శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ మంజులారెడ్డి అభినందించారు. ఇంతటి విశిష్టమైన ఫలితాలను సాధించడానికి తోడ్పడిన ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు పాఠశాల చైర్మన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఎ. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ లోటస్ ల్యాప్ లో ప్రతి విధ్యార్థి ఒక విజేత అని, క్రమ శిక్షణ, వలువలతో కూడిన విద్యా విధానం, అనుభవజ్ఞులయిన ఆధ్యాపకుల విద్యాబోధన మూలంగానే ఇంతటి ఉత్తమ ఫలితాలతో లోటస్ ల్యాప్ కీర్తి ప్రతిష్టలు నింగికెగిశాయని తెలిపారు. ఈ సందర్భంగా పాఠ శాల చైర్మన్ ఎ. శ్రీనివాస్‌రెడ్డి, జోనల్ ప్రిన్సిపాల్ ఉషాకిరణ్, ప్రిన్సిపల్స్ మహాలక్ష్మి, లక్ష్మీప్రియ, చైతన్యలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ట్రాఫిక్ కానిస్టేబుల్‌లకు ప్రమోషన్లు







హయత్ నగర్, మేజర్ న్యూస్: రాచకొండ కమిషనరేట్ పరిధిలోని వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఆరుగురు ట్రాఫిక్ కానిస్టేబుల్ లకు ప్రమోషన్లు వచ్చాయి. ఈ మేరకు సిఐ గట్టు మల్లు వివరాలు వెల్లడించారు. పిఎస్ పరిధిలో పనిచేస్తున్న కే గురు మోహన్ కుమార్, జె రమేష్, జి పవన్ చారి, జి శ్రీనివాస్, వి ధర్మేంద్ర, బి మల్లికార్జున కు హెడ్ కానిస్టేబుల్స్ గా ప్రమోషన్లు వచ్చినట్టు తెలిపారు.

## ప్రతిభ చాటిన విద్యార్థికి అభినందన



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థిని టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాసు గుప్త అభినందించారు. గురువారం ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ కాలేజీలో చదువుతున్న పుట్ట భువనేశ్వరి 993 మార్కులతో స్టేట్లో మూడవ ర్యాంకు సాధించింది. దీంతో శ్రీనివాస్ గుప్తా విద్యార్థినిని అభినందించి, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విద్యార్థిని తండ్రి హరికృష్ణ తదితరులు ఉన్నారు.

# స్టాండింగ్ కమిటీలో 9 అంశాలకు, రెండు టేబుల్ ఐటమ్‌లకు కమిటీ ఆమోదం

## నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం 2వ స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో జరిగింది. జీహెచ్ఎంసీలో వివిధ రహదారుల విస్తరణకు కార్పొరేషన్ ద్వారా సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం తెలిపింది. కమిటీ సమావేశంలో 9 అంశాలు, 2 టేబుల్ ఐటమ్ లకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... స్టాండింగ్ కమిటీ పాలసీ నిర్ణయాల కమిటీ అన్నారు. జీహెచ్ఎంసీ ఆదాయ వనరుల పెంపుపై దృష్టి సారించాలన్నారు. అడిషనల్, జోనల్ కమిషనర్లు ఆయా విభాగాలకు సంబంధించిన టెండర్లు తదితర నిర్ణయ లన్నింటిని స్టాండింగ్ కమిటీలో ఆమోదం పొందిన తర్వాతే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆమోదం లేకుండా ఎలాంటి నిర్ణయాలు తీసుకోరాదని సూచించారు. బల్దియాకు ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికంగా నిధులు ఇచ్చినందుకు స్టాండింగ్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి కర్ణన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత, సయ్యద్ మిన్హాజుద్దీన్, అబ్దుల్ వాహెబ్, పర్వీన్ సుల్తానా, డా.ఆయేషా హుమేరా, మహమ్మద్ సలీం, బాతా జబీన్, మహాలక్ష్మి రామన్ గౌడ్, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, సి.ఎన్.రెడ్డి, ఎం.డి బాబా ఫసియుద్దీన్, వి.జగదీశ్వర్ గౌడ్, బూరుగడ్డ పుష్ప పాల్గొన్నారు.అడిషనల్ కమిషనర్లు వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ, వేణుగోపాల్, పంకజ, గీతా రాధిక, రఘు ప్రసాద్, చంద్రకాంత్ రెడ్డి, యాదగిరి రావు, సుభద్ర దేవి, అలివేలు మంగతాయారు, నళిని పద్మావతి, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్, హేమంత్ బోర్కడే, రవికిరణ్, వెంకన్న, సిసిపి శ్రీనివాస్, సి.ఇ లు రత్నాకర్, భాస్కర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ కోటేశ్వరరావు, చీఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, తదితరులు పాల్గొన్నారు.

**★స్టాండింగ్ కమిటీలో ఆమోదించిన అంశాలు..** 1. కృష్ణ డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేస్-2 మెయిన్ రింగ్ 1 మాన్యుఫ్యాక్చర్ సప్లై, డెలివరీ బండ్లగూడ క్రాస్ రోడ్డు నఫీస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నుండి రాయల్ స్టీల్ ట్రేడర్స్ వరకు పైప్ లైన్ మార్చుటకు, బండ్లగూడ హౌసింగ్ కాలనీ నుండి ఎర్రగుంట వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం, యుటిలిటీ మార్చడానికి రూ. 2.12 కోట్లకు పరిపాలన మంజూరికి కమిటీ ఆమోదం. 2. గోపన్పల్లి విలేజ్లో రాంకీ ఫౌండేషన్ కు కింద అన్ని సౌకర్యాలతో జంతు సంరక్షణ కేంద్రం నిర్మాణం నిర్వహణ కోసం ఇప్పటికే కేటాయించిన 4,350 గజాల స్థలాన్ని /, ఆల్ ఫర్ యానిమల్స్ ఫౌండేషన్కు వారి నిధులతో అవసరమైన పరికరాలను అమర్చడం, వైద్య సదుపాయాల నిర్వహణ కొరకు (25) సంవత్సరాల కాలానికి నామమాత్రపు రుసుం తో లీజుకు అనుమతిస్తూ కమిటీ ఆమోదం. 3. డబీర్ పుర పోలీస్ స్టేషన్ నుండి నాగబౌలి జంక్షన్ వరకు ప్రతిపాదిత 40 అడుగుల రోడ్డు విస్తరణ, సీసీ రోడ్డు ఏర్పాటుకు రూ. 5.10 కోట్ల అంచనా వ్యయానికి పరిపాలన మంజూరి కి కార్పొరేషన్ కు సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.4. రోడ్డు నెం. 36 వద్ద సుమారు 4 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో బాంబో పార్కు అభివృద్ధి, నిర్వహణ, 5373 చదరపు మీటర్ల విస్తీర్ణంలో జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ పార్కును సి.ఎస్.ఆర్ కింద అభివృద్ధి, నిర్వహణకు అపోలో హాస్పిటల్ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ వారికి మూడు సంవత్సరాల కాలానికి ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ఎం.ఓ.యు చేయుటకు కమిటీ ఆమోదం.5. రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ కింద తోపు ఖానా మజీద్ నుండి ఉస్మాన్ గంజ్ వరకు ప్రతిపాదిత 18 మీటర్ల రోడ్డు వెడల్పు నకు 43 ఆస్తుల సేకరణ కు కార్పొరేషన్ కు సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.6. రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ లో భాగంగా గోషామహల్ నుండి ఉస్మాన్ గంజ్ వరకు ప్రతిపాదిత రహదారి విస్తరణ కోసం 19 ఆస్తుల సేకరణ కు కార్పొరేషన్ కు సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.7. రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ లో భాగంగా పోలీస్ ల్యాండ్ నార్త్ వెస్ట్ కార్నర్ నుండి దారుసలాం రహదారి వరకు, మాలకుంట రోడ్డు నుండి ఓల్డ్ తోపు ఖానా రోడ్ వరకు రోడ్డు విస్తరణ కోసం 112 ఆస్తుల సేకరణ కు కార్పొరేషన్ కు సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం. 8. బొడెకి కబార్ నుండి బేగం బజార్ వరకు 12 మీటర్లు, 18 మీటర్ల రహదారి విస్తరణకు, రహదారి వెడల్పును 12 మీటర్ల నుండి 18 మీటర్లకు, 200 మీటర్ల పొడవు పెంచుటకు ప్రభుత్వానికి తెలియజేస్తూ 95 ఆస్తుల సేకరణకు కార్పొరేషన్ కు సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.9. ఖాజాగూడ జంక్షన్, ఐఐటి జంక్షన్, సైబరాబాద్ సిపి ఆఫీస్ గచ్చిబౌలి వరకు 215 అడుగుల రహదారి విస్తరణ, అభివృద్ధి చేయడం, అట్టి జంక్షన్లలో మల్టీలెవల్ ఫ్లైఓవర్లు, గ్రేడ్ సపరేటర్ల నిర్మాణం, అంజయ్య నగర్ నుండి రాంకీ టవర్ రోడ్డు వరకు 150 అడుగల రహదారి విస్తరణ అభివృద్ధికి రూ. 749 కోట్ల ప్రాజెక్ట్ నకు ఇ.పి.సి కింద టెండర్లు పిలవడానికి కార్పొరేషన్ ఆమోదం, అనుమతి కోసం కమిటీ ఆమోదం.

**★టేబుల్ ఐటమ్స్...** 1. రూ. 2.95 కోట్ల అంచనా వ్యయంతో సికింద్రాబాద్ సర్కిల్ బౌద్ధ నగర్ లో సి.సి రోడ్డు పునరుద్ధరణ తో పాటు రోడ్డుకు ఇరువైపులా బాక్స్ డ్రెయిన్ పునరుద్ధరణ పనులు, సెయింట్ అల్బాన్స్ స్కూల్ వద్ద ఆర్.సి.సి బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి కమిటీ ఆమోదం.

2. ఈ.ఈ.ఎస్.ఎల్ ఏజెన్సీ ఎల్.ఇ.డి స్ట్రీట్ లైటింగ్ నిర్వహణ కాంట్రాక్టు ఏప్రిల్ 30 తో పూర్తి అయినందున, కొత్త ఏజెన్సీ ఫైనలైజ్ అయ్యే వరకు లేదా రెండు నెలల పాటు ప్రత్యామ్నాయంగా ఈ.ఈ.ఎస్.ఎల్ ఏజెన్సీ స్ట్రీట్ లైటింగ్ నిర్వహించుటకు కమిటీ ఆమోదం.

# జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సత్కరించిన రవికుమార్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ లో ప్రపంచ కార్మికుల దినోత్సవ సందర్భంగా సానిటేషన్ ఎస్ఆర్ పి నరసింహ ఆహ్వాన మేరకు కార్మికుల ఐక్యతను చాటుతూ జెండా ఆవిష్కరించి జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ మే డే ప్రత్యేకమైన రోజు, కార్మికుల హక్కుల కోసం పోరాడిన వారిని స్మరించుకుంటూ వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం మెరుగైన పని పరిస్థితులను అనుభవిస్తున్నాం. ఆ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ, అందరికీ సమానమైన అవకాశాలు, న్యాయమైన వేతనాలు, సురక్షితమైన పని వాతావరణం ఉండేలా ప్రభుత్వాలు, అధికారులు కృషి చేయాలని తెలిపారు.ప్రతి ఒక్కరి శ్రమ విలువైనది. చిన్నదైనా, పెద్దదైనా, ఏ పని చేసినా సమాజ అభివృద్ధికి తోడ్పడుతుంది. మీ మీరు చేసే పని మనసు పూర్తిగా గౌరవిస్తూ మీ హక్కుల కోసం, మీ కష్టసుఖాల కోసం కొట్లాడడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మాట ఇస్తూ,ఈ మేడే రోజు మీ యొక్క జీవితాలలో కొత్త ఉత్సాహాన్ని, ప్రేరణను నింపాలని మీ శ్రమకు తగ్గ ఫలితం పొందాలని ఆశిస్తూ మరోసారి కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలుపుతున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి కంటెస్టెంట్ కార్పొరేటర్ ఎల్లేష్, నరసింహ, కిరణ్, అనిల్, రాజేష్ యాదవ్, శ్యామ్ రాజ్, శివ, నిర్మల , తిమ్మక్క తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో విజయదుందుభి మ్రోగించిన శ్రీ చైతన్య విద్యా సంస్థలు

## విద్యార్థులను అభినందించిన ఏ.జి.యం సతీష్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలంగాణ పదవ తరగతి పరీక్షా ఫలితాలలో శ్రీ చైతన్య స్కూల్ స్టేట్ టాప్ మార్క్ 594/600 మార్కులతో వి. రాజ శ్రీ మొదటి స్థానాన్ని ఆక్రమించింది. ఇందులో భాగంగా వనస్థలిపురం బ్రాంచ్ కు చెందిన ఎస్. అదితి 586/600 మార్కులతో మొట్టమొదటి మొట్ట మొదటి స్థానాన్ని దక్కించుకుంది. 580 మార్కులు ఆ పైన ముగ్గురు, 550 మార్కులు ఆపైన 22 మంది, 500 మార్కులు ఆ పైన 71 మంది, విద్యార్థులు మంచి మార్కులతో విజయాన్ని సాధించారు. ఈ విజయోత్సవం సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల ఏ.జి.ఎం టి సతీష్ మాట్లాడుతూ శ్రీ చైతన్యకు ధీటుగా మరే విద్యా సంస్థ లేదని శ్రీ చైతన్య విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లోను, ఐ.ఐ.టి, జె.ఇ.ఇ, నీట్ వంటి అన్ని రకాల పోటీ పరీక్షల్లోను శ్రీ చైతన్య విద్యార్థులచే రాష్ట్ర స్థాయిలోను, జాతీయ స్థాయిలోను శ్రీ చైతన్యదే పై చేయి అని విద్యార్థులను అభినందించి వారికి బంగారు పథకాలను బహుకరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ విజయోత్సవంలో ఆర్.ఐ.వెంకట్‌రెడ్డి, కో ఆర్డినేటర్ జితేందర్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డీన్ మహేష్, ఏ.ఓ మల్లేష్, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ రమేష్, ఉపాధ్యాయ బృందం., విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది టపాసులు పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు.

# నడి రోడ్డుపై కారు దగ్ధం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ లోని ప్రధాన రహదారిపై వెళ్తున్న ఓ కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు క్షణాల్లో కారు మొత్తానికి వ్యాపించడంతో వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు ఘటనకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ఈ ఘటన కారణంగా విజయవాడ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# మదర్ డెయిరీ వద్ద మే డే వేడుకలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: మేడే సందర్భంగా హయత్నగర్ మదర్ డెయిరీ యునియన్ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో శేఖర్ రెడ్డి, భాస్కర్ సాగర్, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల చట్టాలను హరిస్తే సహించేది లేదు

## – కేంద్రం 4 కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

## – సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్రాచారి



హయత్ నగర్, మేజర్ న్యూస్: పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హరిస్తే సహించేది లేదని, కేంద్రం తీసుకు వస్తున్న నాలుగు కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందరూ రవీంద్ర చారి డిమాండ్ చేశారు. గురువారం హయత్ నగర్ మండల సమితి, బి ఓ సి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గోల్కొండ నాగరాజు ఆధ్వర్యంలో వివో సి రాష్ట్ర సమితి సభ్యులు, అడ్డా నిర్మాణ బాధ్యులు మందుల కృాఎష్ణ అధ్యక్షతన మేడే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అందోజు రవీంద్ర చారి, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి హాజరై జండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కుల కోసం బలం విప్పి ప్రాణ తర్పణం చేసిన రోజని, ఈ మేడే 24 గంటలు పని దినాలనుండి 8 గంటల పని దినాల కోసం పోరాడి సాధించుకున్న రోజని తెలిపారు. ఇందుకోసం చేసిన నిరసన కార్యక్రమాలలో ప్రాణాలర్పించిన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్నటువంటి 43 చట్టాలను, 29 చట్టాలు నాలుగు కోడ్ లు చేసి యూనియన్ పెట్టుకునే హక్కు లేకుండా పిఎఫ్, ఈఎస్ఐ గ్రావిటీ రాకుండా చేస్తూ కార్పొరేట్ వ్యక్తులకు కార్మికుల శ్రమను దోచుకునే విధంగా చేస్తున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆ నాలుగు కోడ్లను రద్దుచేసి, యధావిధిగా 43 చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రసంగటిత రంగంలో పనిచేస్తున్న వారందరికీ కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని అన్నారు. ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మిక శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, ఏఐటీయూసీ మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రమావత్ సక్రు, సిపిఐ పార్టీ హయత్ నగర్ మండల కార్యదర్శి ఎస్ శ్రీదేవి, సహాయ కార్యదర్శులు మర్రి శోభన్, బి అరుణ్ కుమార్ గౌడ్, మహిళా సమైక్య కార్యదర్శి సరిత, శాఖ కార్యదర్శులు యమున, అనిత, పారిజాత, సుమతి, సౌజన్య, కవిత, కస్తూరి, సరిత, సౌజన్య, రజిత, బి ఓ సి రాష్ట్ర సమితి సభ్యురాలు కవిత, రామస్వామి, ముత్తయ్యతో పాటు ప్రజాసంఘాల నాయకులు, కార్మిక శ్రేణులు పాల్గొన్నారు

# ఘనంగా మేడే వేడుకలు



మియాపూర్,మేజర్ న్యూస్ : కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం రావాలని చందానగర్ సబ్స్టేషన్ వద్ద జెండా ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జగదీష్, జిల్లా నాయకులు చల్లా శోభన్, సిఐటియు శేర్లింగంపల్లి కార్యదర్శి కొంగరి కృాఎష్ణ అన్నారు.మేడే సందర్భంగా చందానగర్ సబ్స్టేషన్ వద్ద జెండా ఆవిష్కారించారు.అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం రావాలని 1886లో అమెరికాలోని చికాగో నగరంలో హే మార్కెట్లో జరిగినటువంటి వీరోచిత పోరాటంలో అప్పుడు ఉన్నటువంటి పెట్టుబడి సమాజం లో ఎనిమిది గంటల పని విధానం కోసం మహోత్తరమైన పోరాటం చేస్తుండగా అక్కడ ఉన్నటువంటి పెట్టుబడిదారులు కార్మికులని విచక్షణారాహితంగా లాఠీచార్జి తుపాకులతో కార్మికుల పెట్టుబడుదారుల మధ్య జరుగుతున్న హోరాహోరా పోరాటం జరుగుతున్న తరుణంలో అక్కడ కొంతమంది కార్మికులు చనిపోయారని,చనిపోయిన వాళ్ళ రక్తం ఏరులై పారుతున్న సమయంలో అక్కడున్నటువంటి మహిళలు ఆ రక్తం మడుగులోంచి తీసిన జెండానే ఎర్రజెండాగా ఆవిర్భవించిందని తెలిపారు. అప్పటినుంచి నేటి వరకు మే డే ను ఒక ప్రాంతానికి పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా మేడేని జరువుకోవడం కార్మికుల హక్కులు కాపాడాలని శ్రమ గౌరవించాలని శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని పోరాటం చేస్తున్నారు. చందానగర్ లో మే డే ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిహెచ్ఎంసి వర్కర్స్ అంగన్వాడీ టీచర్లు, రమేష్ రెడ్డి ఆంజనేయులు క్రాంతి కిరణ్ నాగమణి సువర్ణ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం మార్నింగ్ వాక్ : కార్పొరేటర్ రాగం





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో స్థానిక నాయకులతో కలిసి మార్నింగ్ వాక్ చేపట్టిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను కార్పొరేటర్ రాగం దృాఎష్టికి తీసుకొచ్చారు. వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృాఎషి చేస్తానని కార్పొరేటర్ రాగం తెలిపారు. ప్రజలకు చేరువగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేసేందుకు మార్నింగ్ వాక్ ఉపయోగపడిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం కార్యక్రమంలో భాగంగా స్థానిక రేషన్ షాపులో సక్రమంగా పంపిణీ జరుగుతుందా లేదా అని కార్పొరేటర్ ఆరాతీశారు. అనంతరం సన్న బియ్యం పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారి ప్రాంతంలో నెలకొన్న డ్రైనేజ్, రోడ్డు వంటి సమస్యల పరిష్కారానికి కృాఎషి చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు కార్పొరేటర్ గారు సానుకూలంగా స్పందిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని కార్పొరేటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, పాపిరెడ్డి నగర్ ప్రెసిడెంట్ బద్దం కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ రాంబాబు, ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, లింగారెడ్డి దానయ్య, వరదరాజులు, అనిల్, విజయ్, మహంకాళి రావు, రాజేశ్వర్, చిన్న, మాధవ, శంకర్ గౌడ్, ఆంజనేయులు, ఝాన్సీ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.




# స్థలం వివాదంలో ఘర్షణ

## – వ్యక్తికి గాయాలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: స్థలం విషయంలో వివాదం చోటుచేసుకుని ఘర్షణకు దారి తీసింది. ఈ ఘటనలో ఓ వ్యక్తి గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపుర్మెట్ మండలం లోని కోహెడా గ్రామ రెవెన్యూలో సర్వే నెంబర్ 951, 952 లో 7.28 ఎకరాల భూమి గురించి ప్లాట్ ఓనర్లు బద్రి అశోక్, సత్యనారయణ రెడ్డి, రఘు ఇంకా కొంతమందికి మరియు సంరెడ్డి బాల్ రెడ్డి మధ్య వివాదం కొనసాగుతోంది. అసలు భూ యజమానులు కంగుల కుటుంబ సభ్యులు కంగుల రాములు, పోచయ్య, మరి కొంతమంది కలసి కంగులా గండయా, కంగులా ఈదయ్య లకు సాధారణ పవర్ అటార్నీ (జిపిఎ) ను మంజూరు చేశారు. వారు ఆ భూమిని 1970లో లేఅవుట్ చేసి 170 ఓపెన్ హౌస్ ప్లాట్లుగా మార్చి, వినియోగదారులకు విక్రయించారు. ఆ తరువాత కంగుల కుటుంబ చట్టబద్ధమైన వారసులు అంతకుముందు జిపిఎ చట్టబద్ధంగా చెల్లదని ఈ భూమిని 2013లో సంరెడ్డి బాల్ రెడ్డికి విక్రయించారు. 2014 నుండి భూమి వివాదం నడుస్తుంది. ఈ వివాదం గురించి ప్లాట్ యజమానులు ఎల్ బీ నగర్ కోర్టును ఆశ్రయించారు. దీంతో వీరికి పెర్పెటువల్ ఇంజన్షన్ కింద కోర్టు ఆర్డర్ వచ్చింది. సామ్రెడ్డి బాల్ రెడ్డి ఫిబ్రవరి 19 న పోలీసు జోక్యాన్ని నిరోధిస్తూ రిట్ పిటిషన్ ను హైకోర్టులో దాఖలు చేయాగా, హైకోర్టు పోలీస్, హైడ్రా కి జోక్యం చేసుకోకుండా ఆర్డర్ ఇవ్వటం జరిగినది. దీంతో గట్టు మధ్యాహ్నం 20 మంది ప్లాట్ యజమానులు సత్యనారాయణ రెడ్డి, బద్రి అశోక్, రఘు, కుమారి, గణేష్, వెంకట్ రెడ్డి, మరికొంత మంది తమకు కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ వచ్చిందని తమ ప్లాట్లను శుభ్రం చేయడానికి జెసిబితో భూమిలోకి ప్రవేశించి వాళ్ళ ప్లాట్స్ ను క్లీన్ చేస్తున్నారు. సామ్రెడ్డీ బాల్ రెడ్డి, సంరెడ్డి దిలీప్ రెడ్డి, శీలం శ్రీను, మరొకరు వచ్చి ప్లాట్ యజమాని సత్యనారాయణ రెడ్డి, పండుగల వెంకటేష్, నవీన్ రెడ్డి, బద్రి అశోక్, రఘు, వెంకట్ రెడ్డి, మరికొంత మంది ప్లాట్ ఓనర్స్ తో గొడవపడి కర్రలు, రాళ్ళు, గడ్డికోసే కత్తితో కొట్టగా సత్యనారాయణకి తలకు, నవీన్ చిటికన వేలుకు, వెంకటేష్ కి స్వల్ప గాయాలయ్యాయి. ఈ గొడవలో సంరెడ్డి బాల్ రెడ్డికి కూడా ప్లాట్ ఓనర్స్ కర్రలు, రాళ్ళతో కొట్టగా తలకు, లోపలి గాయాలయ్యాయి. పరస్పరం ఇరు వర్గాలు పిర్యాదు చేసుకోగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.. .



# ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా సీనియర్ జర్నలిస్టులకు సన్మానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరూ సీనియర్ జర్నలిస్టులైన గొరిగే రమేష్ మరియు జూలూరి రమేష్ ను సన్మానిస్తున్నట్టు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. వీరిద్దరూ గత 30 సంవత్సరాలుగా సీనియర్ జర్నలిస్టుగా సేవలందిస్తున్నారు.ఈనెల మూడవ తేదీ శనివారం బర్కత్పురా లోని జస్టిస్ వామన్ రావు నివాసంలో ఈ సన్మాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని నిర్ణయించుకొని 1992 సంవత్సరంలో జర్నలిస్టు వృాఎత్తిని ఎంచుకున్న గొరిగే రమేష్ అనేక కథనాలను రాసి వాటి ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడ్డా రన్నారు.అప్పట్లో ప్రఖ్యాతిగాంచిన ఉదయం తెలుగు దినపత్రికలో చేరి ఆ తర్వాత ఆంధ్రజ్యోతి, వార్త పత్రికలలో పనిచేయడం జరిగిందనీ తెలిపారు.ప్రజా సమస్యలు ప్రజా సమస్యల ను అధికారులు దృాఎష్టికి తీసుకు వెళ్లేందుకుగాను ఎన్నో కథనాలను ప్రచురింపజేసి ప్రజల ఆదరాభిమానాలను చురగొనడం జరిగిందన్నారు. సీనియర్ జర్నలిస్టుగా ఎంతో పరిణతి పొందిన గొరిగే రమేష్ కు జాతీయ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# సైబర్ మోసగాళ్ల ఆట కట్టించడానికి కేంద్రం అదిరిపోయే అడుగు వేసింది



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇక పై సైబర్ నేరాల ద్వారా సంపాదించిన నల్లధనాన్ని తెల్లగా మార్చే వారి భరతం పట్టేందుకు 'ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్' (4సి)కి మరింత పవర్ వచ్చింది.ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్లు, బ్యాంకింగ్ మోసాలు, క్రిప్టోకరెన్సీ మోసాలు ఎంతలా పెరిగిపోయాయో నిత్యం చూస్తూనే ఉన్నాం.. వీటన్నిటి వెనుక ఉన్న డబ్బు మాయాజాలాన్ని ఛేదించడానికి కేంద్ర ప్రభుత్వం ఒక బ్రహ్మాస్త్రం ప్రయోగించింది. 'ప్రివెన్షన్ ఆఫ్ మనీ-లాండరింగ్ యాక్ట్' కింద 4సీ ని చేర్చింది. అంటే ఇకపై 4సి ఇతర దర్యాప్తు సంస్థలతో సమాచారం పంచుకోగలదు, అంతేకాదు సైబర్ నేరస్తుల గుండెల్లో దడ పుట్టించగలదు. దీని ద్వారా హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఈ సంస్థకు ఇప్పుడు కీలకమైన డేటాను యాక్సెస్ చేసే వీలుంటుంది. దీనివల్ల సైబర్ నేరగాళ్లు దాచిన డబ్బు ఎటు పోతుందో కనిపెట్టడం, వారిని పట్టించడం కూడా చాలా సులువు అవుతుంది. ఇది నిజంగా ఒక గొప్ప ముందడుగు, మన డిజిటల్ ఆర్థిక వ్యవస్థను మరింత సురక్షితంగా మార్చడానికి ఇది చాలా ఉపయోగపడుతుంది. 4సి ఎప్పుడూ సైబర్ నేరాలను ఎదుర్కోవడంలో ముందుంటుంది. 1930 హెల్ప్లైన్ ఏర్పాటు చేసి ఎంతో మంది బాధితులకు సహాయం చేసిందని జియోట్టస్ క్రిప్టో ప్లాట్ఫామ్ సీఈఓ విక్రమ్ సుబ్బురాజ్ అన్నారు. 4సి క్రిప్టో ఇండస్ట్రీతో కలిసి పనిచేస్తోంది. అంతేకాదు మా వంటి బాధ్యతాయుతమైన ఎక్స్ఛేంజ్లతో కలిసి దర్యాప్తు సామర్థ్యాలను పెంచుతోంది. డిజిటల్ ఆస్తుల విషయంలో సురక్షితమైన లావాదేవీల కోసం మంచి పద్ధతులను ప్రోత్సహిస్తోంది. దీనివల్ల నమ్మకం ఏర్పడి, మోసాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవడానికి వీలైంది, అని సుబ్బురాజ్ తెలిపారు. వీరి సంస్థ డిజిటల్ ఆస్తులకు సంబంధించిన మోసాలను దర్యాప్తు చేయడంలో సహాయం చేస్తోంది.కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం సైబర్ నేరాలను అరికట్టాలనే పట్టుదలకు నిదర్శనం. ఇకపై దర్యాప్తు సంస్థలు మరింత వేగంగా, సమర్థవంతంగా స్పందించగలవు.దీనికి సంబంధించి నిపుణులు ఏమంటున్నారంటే ప్రివెన్షన్ ఆఫ్ మనీ-లాండరింగ్ యాక్ట్'కింద 4సి కి మరిన్ని అధికారాలు ఇవ్వడం వల్ల క్రిప్టో ఆస్తులకు సంబంధించిన ఆర్థిక నేరాలను గుర్తించడం, నిరోధించడం, వాటి పై వేంటనే స్పందించడం మరింత సులువు అవుతుంది. ఇది టెక్నాలజీని ప్రోత్సహిస్తూనే బాధ్యతగా ఉండాలనే ఒక మంచి సంకేతం ఇస్తోంది అని అన్నారు. కాబట్టి సైబర్ నేరగాళ్ల ఆటలు ఇక సాగవు ! 4సి ఇప్పుడు మరింత పవర్ఫుల్గా, వేగంగా నేరస్థుల పట్టిస్తుంది.

# కార్మికులను కట్టు బానిసలుగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం తహతహలాడుతుంది

## సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కార్మికులను కట్టు బానిసలుగా మార్చి పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున లాభాలను సమకూర్చాలని కేంద్ర ప్రభుత్వం తహతహలాడుతుందని, ప్రభుత్వ విధానాలకు ప్రతిఘటన, పోరాటాలు క్రమంగా ఊపొందుకుంటున్నాయని సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ అన్నారు. గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి ఏరియాలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక దీక్ష దినం మేడే సందర్భంగా పతాకావిష్కరణలు , కార్మిక ప్రతిజ్ఞ చేయడం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలనుదేశించి సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ 139 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం కార్మికులు పోరాడి, ప్రభుత్వం యొక్క దాష్టీకానికి బలైన మృూఎతవీరులను స్మరించుకుంటూ వారి యొక్క స్ఫూర్తితో కార్మిక ప్రజా పోరాటాలు నిర్మించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఆనాడు పోరాడి సాధించిన ఎనిమిది గంటల పని దినాన్ని ఈరోజు కేంద్ర ప్రభుత్వం 12 గంటలకు పెంచి కార్మికుల యొక్క శ్రమను పెట్టుబడిదారులకు దారా దత్తం చేయాలని చూస్తుందని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్స్ గా అమలు చేయాలని చూస్తుందన్నారు. ఐదు సంవత్సరాల నుండి లేబర్ కోడ్స్ అమలు కాకుండా కార్మికులోకం పోరాటాలతో నియంత్రిస్తుందని కొనియాడారు. పాలకుల శ్రేయోభిలాషులైన బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు అపరిమితమైన లాభాలు కల్పించాలని తహతలాడుతుందన్నారు. కార్మిక వర్గం ఇతర వివిధ ప్రజానీకం నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం సాగిస్తూనే పెట్టుబడిదారీ విధానంలోని డొల్లతనాన్ని బహిర్గతం చేయడం కోసం సిఐటియు ప్రజా పోరాటాలు నిర్వహించాలని కోరుకుంటున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సిఐటియూ నిర్వహించే పోరాటాలలో కార్మికులందరూ ఐక్యంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ 139 మే డే సందర్భంగా బాచుపల్లిలో ఇండస్ట్రియల్ ఏరియా సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్, ఇంద్రానగర్ మెయిన్ రోడ్డు వద్ద భీ. మాణిక్యం, మున్సిపల్ కార్యాలయం వద్ద కే లక్ష్మి, అంబేద్కర్ ఎస్సీ కాలనీ లో మున్సిపల్ నాయకులు నరసింహ, రాజీవ్ గాంధీ నగర్ లో ఎన్ యాదయ్యలు జండా ఆవిష్కరణలు నిర్వహించడం జరిగింది. మున్సిపల్ వార్డ్ ఆఫీసు దగ్గర నుండి ఎస్సీ కాలనీ మీదుగా బాచుపల్లి చౌరస్తా, మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. శ్రమను గుర్తిద్దాం శ్రమను గౌరవిద్దాం ఉద్దేశంతో పారిశుద్ధ్య కార్మికులు పోచమ్మ, నరసింహలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే పోచమ్మ ఈ నాగమ్మ, కే రేణుక, ఎన్ భాగ్యలక్ష్మి, ఆర్ సువర్ణ, కే మౌనిక, బాలయ్య, దుర్గయ్య, కే సత్యమ్మ, యాదన్న, శ్రీను, ప్రవీణ్, మాధవి, రాజశేఖర్, సతీష్ తదితర కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.



# స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు




జవహర్ నగర్, మేజర్న్యూస్ః మేడే స్ఫూర్తితో కార్మికులకు న్యాయం జరిగేలా పోరాటాలను ఉధృతం చేద్దామని స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం (ఎస్బిఎన్కే) రాష్ట్ర అధ్యక్షులు జి చంద్రమౌళి, ఏఆర్కేఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎస్ కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు యు కుమారస్వామి పిలుపునిచ్చారు. మే ఒకటిన మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్లో స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు యు కుమారస్వామి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజీవ్గాంధీ నగర్, గబ్బిలాల్పేట, ఇంద్ర రాజీవ్నగర్, బీజేఆర్నగర్ పలు ప్రాంతాలల్లో జె ండాలు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...భారత కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను రద్దు చేశారని, వాటి స్థానంలో 4 లేబర్ కొడ్స్ రూపొందించారన్నారు. ప్రస్తుతం లేబర్ కొడ్సలు కార్పోరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్నాయని ఆరోపించారు. రోజుకు 12 గంటల పని చేసే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మేడే కార్మిక ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పోరాటాల ద్వారానే కార్మికులు తమ హక్కులను, వేతనాలను పెంచుకోగలుగుతారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల గురించి ఏమాత్రం పట్టించుకోవడంలేదని, పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా ఎంతో మంది కార్మికులను వేధిస్తుందని ఆరోపించారు. ఈకార్యక్రమంలో ఎస్బిఎన్కే ఎన్ రవి, ప్రధాన కార్యదర్శి బంద్రవెల్లి శ్రీనివాస్, కృష్ణ, మేడ సోమయ్య, విజయ్కుమార్, ప్రభు, షేక్ బాబా, సంజీవులు, రాజుకుమార్, శ్రీనివాస్, భిక్షపతి, లింగారెడి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో హైదరాబాద్ జిల్లాలో 84.98శాతం ఉత్తీర్ణత-జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి

### జిల్లాలో మొత్తం 34 ప్రభుత్వ హైస్కూల్లలో 100 శాతం ఉత్తీర్ణత



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో హైదరాబాద్ జిల్లాలో ఈసారి 84.98శాతం ఉత్తీర్ణత శాతాన్ని సాధించి, సరికొత్త రికార్డును సృష్టించారని,ఈసారి ఏకంగా 34 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణతను సాధించి,జిల్లాకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు పరీక్షలో తమ సత్తాను చాటిచెప్పారని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి తెలిపారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షల ఉత్తీర్ణతకు సంబంధించిన పూర్తి వివరాలను గురువారం “మేజర్న్యూస్”కు వెల్లడించారు. ఈసారి జరిగిన పరీక్షల్లో హైదరాబాద్ జిల్లానుంచి ప్రభుత్వ,ప్రైవేట్, ఎయిడెడ్,బి.సి.వెల్ఫేర్,రెసిడెన్షియల్ ఆఫ్ మైనార్టీ,రెసిడెన్షియల్,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్కు సంబంధించిన పాఠశాలలనుంచి,హాస్టళ్ళనుంచి మొత్తం 73,911 మంది విద్యార్థిని,విద్యార్థులు పరీక్ష రాయడం జరిగిందని, ఇందులో65,436 మంది పరీక్షలో ఉత్తీర్ణులయ్యారని,జిల్లాలో మొత్తం ఉత్తీర్ణత 88.53 శాతం అని ఆమె తెలిపారు. ఎయిడెడ్ కింద 3030 మంది,బి.సి.వెల్ఫేర్నుంచి 1898 మంది,ప్రభుత్వ పాఠశాలలనుంచి 6256 మంది,రెసిడెన్షియల్ ఆఫ్ మైనార్టీనుంచి1687 మంది,ప్రైవేట్ పాఠశాలలనుంచి 52,216 మంది,రెసిడెన్షియల్నుంచి 124 మంది,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్నుంచి 225 మంది విద్యార్థిని,విద్యార్థులు ఉత్తీర్ధులుఅయి,మొత్తం 88.53 శాతం మేరకు ఉత్తీర్ధులయ్యారని డి.ఈ.ఓ. రోహిణి పేర్కొన్నారు. జిల్లాలో 2023వ సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 71.83 శాతం,2024 సంవత్సరంలో 79.29 శాతం,2025 సంవత్సరంలోమాత్రం ఏకంగా 84.98శాతం ఉత్తీర్ణత సాధించి, జిల్లాకే ఎంతో పేరు,ప్రతిష్టలను తీసుకువచ్చారని ఆమె తెలిపారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించడంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిగారు తీసుకున్న ముందు జాగ్రత్త చర్యలవల్లకూడ పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించినట్లు అందుకు ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలో జిల్లానుంచి ఉత్తమ ఫలితాలను సాధించడంలో ఎంతో చొరవ తీసుకుని, శ్రమించిన వారందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు డిఈ.ఓ. ఆర్. రోహిణి తెలిపారు.



జనం మధ్య బెదిరింపులకు పాల్పడిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పై చర్యలు చేపట్టాలని పనస్తలివురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన హస్తినావురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేంది శశిధర్ రెడ్డి నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు... **కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్...**

## ఘనంగా బక్క నరసింహ పుట్టినరోజు వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అనుచరుడు బక్క నరసింహ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కె ఎస్ ఆర్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. అనంతరం కొలన్ శ్రీనివాస్ రెడ్డి నరసింహతో కేక్ కటింగ్ చేయించి, శాలువాద సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆశీర్వదిస్తూ, ఒక మంచి కార్యకర్తగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గీతం పరిశోధక విద్యార్థి సంతోష్ కుమార్‌కు డాక్టరేట్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం,హైదరాబాద్ లోని ఈఈసీఈ విభాగం పరిశోధక విద్యార్థి బి.సంతోష్ కుమార్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'వైర్ లెస్ సెన్సార్ నెట్వవర్క్ లలో నెట్ వర్క్ జీవితకాల మెరుగుదల కోసం సింక్ రీపొజిషనింగ్ టెక్నిక్ ని ఉపయోగించి తప్పు నోడ్ ల గుర్తింపు'పై అధ్యయనం చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఈఈసీఈ ప్రొఫెసర్ పి.త్రినాథరావు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ సంతోష్ పరిశోధన డబ్ల్యూ ఎస్ ఎన్ లలో శక్తి సామర్థ్యం, తప్పు గుర్తింపు. నెట్ వర్క్ దీర్ఘాయువు వంటి కీలక సవాళ్లను పరిష్కరించేందుకు దోహదపడుతోందని తెలిపారు. ఈ అధ్యయనం అధునాతన ఆప్టిమైజేషన్ పద్ధతులను ప్రతిపాదిస్తుందన్నారు. క్లస్టర్ బేస్డ్ ఆప్టిమల్ సింక్ రీపొజిషనింగ్ () పద్ధతి, ఇంప్రూవ్డ్ గ్లోవార్మ్ స్వార్మ్ ఆప్టిమైజేషన్, పొజిషన్ సెర్చ్, ఎంపరర్ పెంగ్విన్ ఆప్టిమైజేషన్ ద్వారా మెరుగైన ఫ్లవర్ పరాగసంపర్కం చెందుతా యన్నారు. ఇవి లోపభూయిష్ట నోడ్ లను తెలివిగా గుర్తించడం, పునరుద్ధరించడం చేస్తాయని తెలిపారు. ఈ పద్ధతులు సమిష్టిగా శక్తి వినియోగాన్ని మెరుగుపరుస్తాయని, జాప్యం, ప్యాకెట్ నష్టాన్ని తగ్గించడంతో పాటు మొత్తం నెట్ వర్క్ పనితీరును మెరుగుపరుస్తాయని వివరించారు. ఎన్ఎస్-2 ఉపయోగించి అనుకరించిన ఈ ఫలితాలు,పర్యావరణ పర్యవేక్షణ,విపత్తు ప్రతిస్పందన,ఆరోగ్య సంరక్షణ , నిఘా, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ)లో అనువర్తనాలతో ప్యాకెట్ డెలివరీ,తప్పు-సహనం, నెట్ వర్క్ జీవితకాలంలో గణనీయమైన మెరుగుదలను ప్రదర్శిస్తాయని తెలియజేశారు.డాక్టర్ సంతోష్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి,పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## పదవ తరగతి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన పంచశీల శ్రీనివాస్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :మూసా పేట లోని పంచశీల స్కూల్ లో పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. పాఠశాల విద్యార్థులను కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల మొదటి ర్యాంక్ ఆర్. ప్రవీణ్ 560 మార్కులు, జి. కవిత 553 మార్కులు, టి. సింధు 549 మార్కులు, టి. విష్ణు ప్రియ 547 మార్కులు, పి. జ్ఞానశ్రీ సాయి అన్ను ల 545 మార్కులు సాధించారని తెలిపారు. 500 పైన వచ్చిన విద్యార్థులు 16 మంది ఉన్నారని, అందరూ పేద విద్యార్థులే అని పేర్కొన్నారు. హమాలీ, మేస్త్రీ, కార్మికులు, ఇలా పని చేసి జీవించే వారి పిల్లలే అత్యుత్తమ మార్కులు సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సినీపోలిస్ దేశవ్యాప్తంగా అందాజ్ అప్న అప్న క్లాసిక్‌కి తిరిగి థియేటర్లలో ప్రదర్శన
### ప్రముఖ కామెడీ కల్ట్ క్లాసిక్ మళ్లీ తెరపైకి వస్తోంది




హైదరాబాద్, మేజర్ న్యూస్: తేజా మైన్ హూన్, మార్క్ ఇధర్ హై. ఈ డైలాగ్ విన్న వెంటనే గుర్తొస్తే, మీరు నిజంగా ఒక పెద్ద తెర ఫ్లాష్బ్యాక్కు సిద్ధంగా ఉండండి. భారతదేశంలో మొట్టమొదటి అంతర్జాతీయ సినిమా ప్రదర్శక సంస్థగా పేరుగాంచిన సినీపోలిస్, బాలీవుడ్లో అత్యంత ప్రముఖమైన హాస్యచిత్రాలలో ఒకటైన అందాజ్ అప్న అప్న సినిమాను మళ్లీ థియేటర్లకు తీసుకొస్తోంది. 1994లో మొదట విడుదలైన ఈ సినిమా, వినయ్ కుమార్ సిన్హా నిర్మాతగా, రాజ్కుమార్ సంతోషి దర్శకత్వంలో రూపొందింది. అమీర్ ఖాన్, సల్మాన్ ఖాన్, రవీనా టాండన్, కర్ష్మి కపూర్, పరేష్ రావల్ వంటి ప్రముఖ తారాగణం తమ విలక్షణమైన హాస్యపాత్రలతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. ఇప్పటికి ఈ చిత్రం కల్ట్ క్లాసిక్గా మారింది. ఇప్పుడు, 30 సంవత్సరాల తర్వాత, ఈ చిత్రానికి మళ్లీ వెండితెరపై ప్రదర్శనను ఇవ్వాలని నిర్ణయించబడింది. వినోదభరితమైన పాత సినిమాల పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తి, మరియు నాస్టాల్జిక్ అనుభవాలపై పెరుగుతున్న డిమాండ్ మధ్య, ఈ రీ-రిలీజ్ ఆ సినిమాకు ఉన్న ప్రత్యేక స్థానం, అనేక తరాల అభిమానులకు జరుపుకునే వేడుకలా నిలవనుంది. సినీపోలిస్లో, అన్ని తరాల ప్రేక్షకులను కలిపే సినిమాను తీసుకురావడమే మా లక్ష్యం. అందాజ్ అప్న అప్న కేవలం సినిమా కాదు, అది తెరమీద మళ్లీ ఊహించుకునే ఓ నాస్టాల్జియా. ఈ రీ-రిలీజ్ ద్వారా మేము ఐకానిక్ కథనాన్ని స్మరించుకుంటూ, కొత్త పాత ప్రేక్షకులను ఒక్కసారి మళ్లీ కలిపి నవ్వించాలనే ఉద్దేశంతో ముందుకు వస్తున్నాం, అని సినీపోలిస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ దేవాంగ్ సంపత్ తెలిపారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మే డే సందర్భంగా బలకపురి డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వై శ్రీనివాస్ ఆధ్వర్యంలో మేడే ప్రోగ్రాం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మున్సిపల్ కార్మికులని సన్మానించి వారికి చీరలు పెట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ బింగి నవీన్
రాష్ట్ర నాయకులు రహీం బాయ్ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ అలీ డివిజన్ ఉపాధ్యక్షుడు చాంద్ పాషా శంకర్ గౌడ్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మక్బూల్ గారు యువత అధ్యక్షుడు కే ఎం సాయి గారు ప్రధాన కార్యదర్శి కొండమడుగు కళ్యాణ్ ప్రవీణ్ రాజు గట్ల శ్రీనివాసు యాదవ్ మహేష్ ఎస్సీ సెల్ కార్యదర్శి కృష్ణ బాక్సర్ కృష్ణ రాష్ట్ర నాయకులు శివ ముదిరాజ్ రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు శంకర ముదిరాజ్ ముచ్చుక్కుర్తి ప్రభాకర్ గారు ఇంద్రనగర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

కాప్రా, మేజర్ న్యూస్: పదోతరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృాష్టించారని ఇసీఐఎల్ రీజినల్ జోన్ ఏజీఎం కృాష్ణ వెల్లడించారు. గురువారం డా. బి.ఎస్ రావు భవన్ లో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్టేట్ టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఎస్ ఎస్ సి ఫలితాల్లో శ్రీ చైతన్య మెహదీపట్నం జోన్ , బోయినపల్లి శాఖకు చెందిన వి. రాజ శ్రీ స్టేట్ టాప్ మార్క్ 600కి 594 మార్కులు సాధించి తెలంగాణ గర్వపడేలా విజయకేతనం ఎగరవేసిందని తెలియజేశారు. మెహదీపట్నం జోన్ లో 1411 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వారిలో 500 పైన మార్కులు 773 మంది విద్యార్థులు సాధించారన్నారు. సందర్భంగా ఆర్ఐ హరికృాష్ణ , శ్రీరామ్ రెడ్డి , కోఆర్డినేటర్ జైపాల్ రెడ్డి , ప్రిన్సిపాల్స్, డీన్స్, ఇంచార్జులను ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు విద్యార్థులకు, అభినందనలు తెలిపారు. తల్లిలాంటి శిక్షణ , తండ్రి లాంటి రక్షణ శ్రీ చైతన్య విద్యాసంస్థ లక్ష్యంగా విద్యార్థులకు ఉత్తమ విద్యనందిస్తుందన్నారు. ఈ సందర్భంగా హెబ్బీకాలనీ నుంచి ఇసీఐఎల్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు.



## కార్మికుల శ్రమే అభివృద్ధికి మూలం
### డాక్టర్ రవి శేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కార్మికుల శ్రమే అభివృద్ధికి మూలమని కష్టజీవుల శ్రమను గుర్తించాలని, శ్రమను గౌరవిద్దామని కార్మకులు తమ హక్కుల కోసం పోరాడి సాధించిన రోజు మేడే అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి. రవిశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం కళ్యాణ్‌నగర్ వెంచర్ శ్రీ ప్రధాన ద్వారం వద్ద సిఐటియు ఆధ్వర్యములో ప్రముఖ కార్మిక నాయకుడు సాయి శేషగిరిరావుతో కలసి జండా ఆవిష్కరణ అనంతరం కార్మిక హక్కులను కాపాడుదాం. వారి హక్కుల కోసం పోరాడుదాం అంటూ కార్మికులతో కలసి పిడికిలి ఎత్తి నినాదాలు చేశారు. ఈ సందర్భంముగా ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకుంటున్న కార్మిక కర్షకులందరికీ మేడే శుభాకాంక్షులు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమము జరిగినది. కార్యక్రమములో కార్మిక నాయకులు శ్రీనివాస్ బాలు, సోమేష్, నాగరాజు, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో 'కృష్ణవేణి టాలెంట్ స్కూల్' విద్యార్థుల ప్రతిభ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పదో తరగతి ఫలితాల్లో 127 రంగారెడ్డి నగర్ డివిజన్, నందానగర్ లోనున్న కృాష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ అభినందించారు. కృాష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఉత్తీర్ణతలో మొదటి టాపర్ కావ్య -572, ద్వితీయ స్థానంలో హరిచరణ్ సూర్య -560, తృాతీయ స్థానంలో నిత్యంజలి 537 మార్కులు సాధించారు. పది మంది విద్యార్థులు 500ల పై మార్కలను సాధించగా, 12 మంది విద్యార్థులు 494 నుండి 450 వరకు మార్కులను సాధించారు. ఈ సందర్భంగా కె.యం.ప్రతాప్ మాట్లాడుతూ ఈ ఫలితాలకు ఉపాధ్యాయుల నిరంతర కృాషి, ప్రత్యేక ప్రణాళిక, తల్లిదండ్రుల సహకారంతో సాధ్యమైందని తెలిపారు. అనంతరం కృాష్ణవేణి టాలెంట్ స్కూల్ మేనేజ్మెంట్ వారు బాణసంచా కాల్చి విద్యార్థులకు మిఠాయిలను తినిపించారు. పదవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణతను సాధించినందుకు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కృాష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రేమ లతీసన, కరస్పాండెంట్ అశోక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నగరపోలీస్ కమిషనరేట్‌ను పునర్ వ్యవస్థీకరణకు శ్రీకారంచుట్టిన నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ ప్రత్యేకంగా సిటీ పోలీస్ కమీషనరేట్‌ను పునఃవ్యవస్థీకరణకు గురువారం తన కార్యాలయంలో శ్రీకారంచుట్టారు. నగర పోలీస్ కమీషనరేట్‌ను 35సంవత్సరాల తర్వా జి.ఓ.ఎం.ఎస్. నెం.32ద్వారా నగర పోలీస్ కమీషనరేట్‌ను పునః వ్యవస్థీకరణకు తగిన ఉత్తర్వులు జారీ చేశారు. నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ జారీ చేసిన జి.ఓ. ప్రకారం కొత్తగా రెండు అదనపు లా అండ్ ఆర్డర్ జోన్‌లు,(సౌత్ ఈస్ట్+సౌత్ వెస్ట్),11 కొత్త లా అండ్ ఆర్డర్ డివిజన్లు,ఒక అదనపు ట్రాఫిక్ జోన్ (ట్రాఫిక్-3),మరో 11 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లు మొత్తం కల్పి 71కాగా, మరో 13 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు,(మొత్తం 31),ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నగరంలో ఉన్న 7 జోన్లకు 7 మహిళా పోలీస్ స్టేషన్లలతోపాటు మహిళా భద్రతా విభాగం,ప్రత్యేకం సైబర్ క్రైమ్ యూనిట్,ఐ.టి. వింగ్,నార్కొటిక్స్ వింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ మార్పులకోసం అదనంగా 1200 మంది సిబ్బందిని మంజూరు చేయడం జరిగిందని,గత రెండు సంవత్సరాలుగా, పోలీస్ స్టేషన్లు సరిహద్దులపై, కొత్త పోలీస్ స్టేషన్లకు వెళ్ళడంలో ఏదురు అవుతున్న సమస్యలపై ప్రజలనుంచి కొన్ని ఫిర్యాదులు రావడం జరిగిందన్నారు. ట్రాఫిక్ పోలీసులకు,లా అండ్ ఆర్డర్ పోలీసులకు కొన్ని ప్రాంతాల్లో అధికార పరిధిపై గందరగోళం నెలకొనడం,సైబర్ క్రైమ్‌వింగ్‌ను మరింత బలోపేతం చేయవల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. నగర అధికారులందరితోకల్సి చర్చించి, ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని, ప్రభుత్వంపై ఏలాంటి ఆర్థిక భారం లేకుండా,మొత్తం హైదరాబాద్ సిటీ పోలీసులకు మంజూరైన 17,020 మంది సిబ్బందిని అంతర్గత సర్దుబాటు,పునః కేటాయింపులు, మార్పు లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరిగిందన్నారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదిత పునర్ సద్దుబాటుకు జి.ఓ. నెం.57 (హోమ్ లీగల్ డిపార్టుమెంట్)గత నెల 24వ తేదిన ఆమోదించడం జరిగిందన్నారు. ఈ మార్పులవల్ల రాబోయే పదేళ్ళవరకు హైదరాబాద్ నగర పోలీసులు బాగా పనిచేయడానికి ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. హైదరాబాద్ నగర పోలీస్ పరిధిలో 72వ లా ఆండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌గా నూతనంగా టోలిచౌకి లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంతకుముందున్న ఫిల్మ్‌నగర్ పి.ఎస్.,మెహిదీపట్నం పి.ఎస్.(పూర్వ హుమాయున్‌నగర్‌పి.ఎస్.)గోల్కొండ పి.ఎస్. పరిధిలో ఉన్న కొన్ని ప్రాంతాలను ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేసిన టోలిచౌకీ పోలీస్ స్టేషన్ పరిధిలోకి విలీనం చేయడం జరిగిందన్నారు. డివిజన్‌లు,పోలీస్ స్టేషన్ల పేరు మార్పు,స్థానిక ప్రజలు తొందరగా గుర్తు పట్టడానికి వారికి అనువుగా ఒక లా అండ్ ఆర్డర్ డివిజన్ పేరు, మూడు లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లకు స్థానికంగా ప్రసిద్ధి చెందిన ,స్థానిక సూచనలను ప్రతిబింబించేలా ఈ కింద తెలిపిన విధంగా పేర్లను మార్చినట్లు ఆయన తెలిపారు. గోల్కొండ డివిజన్‌ను ఇప్పుడు టోలిచౌకీ డివిజన్‌గాను, సెక్రెటేరియట్ పి.ఎస్.ను లేక్ పి.ఎస్.గా, హుమయూన్‌నగర్ పి.ఎస్.ను మెహిదీపట్నం పి.ఎస్.గాను,షాహినాయత్‌గంజ్ పి.ఎస్.ను గోషామహల్ పి.ఎస్.గా పేర్లను మార్చినట్లు ఆయన చెప్పారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పునర్ వ్యవస్థీకరణ 28 లా అండ్ ఆర్డర్ డవిజన్ల ప్రకారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల హద్దులు ఉండాలని,(ముందుకునుంచి ఉన్న పద్ధతి ప్రకారం) ప్రస్తుతం ఉన్న మారేడ్‌పల్లి,బోయిన్‌పల్లి, నారాయణగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను తీసేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ల పరిధి ప్రకారం వాటికి సంబంధించిన ఏరియాల్లో పనిచేయడానికి నాంపల్లి ట్రాఫిక్ పి.ఎస్.,అంబర్‌పేట్ పి.ఎస్.,లంగర్‌హౌస్ పి.ఎస్.,బహదూర్‌పురా పి.ఎస్.,నల్లకుంట పి.ఎస్.ల పేర్ల మార్చి, ట్రాపిక్ గాంధీనగర్ పి.ఎస్.,ట్రాఫిక్ ఉస్మానియా యూనివర్సిటీ పి.ఎస్.,ట్రాఫిక్ కుల్సుంపురా పి.ఎస్.ఛత్రీనాక పి.ఎస, సైదాబాద్ పి.ఎస్.లుగా పేర్లు మార్చబడ్డాయన్నారు. ప్రత్యేక యూనిట్ల ఏర్పాటుతో మహిళా భద్రతా వింగ్‌ను బలోపేతం చేయడానికి యాంటీ -హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్,,దీనికి ఒక ఇన్‌స్పెక్టర్,8మంది సిబ్బంది,జువైనైల్ బ్యూరోయూనిట్‌కు దీనికి ఒక ఇన్‌స్పెక్టర్‌తోపాటు 7మంది సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ప్రతి లా అండ్ ఆర్డర్ జోన్‌లో ఒక సైబర్ క్రైమ్ సెల్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి సైబర్ క్రైమ్ సెల్‌కు ఒక ఎస్.ఐ.తోపాటు 5గురు పోలీస్ కానిస్టేబుళ్ళ సిబ్బంది ఉంటారన్నారు. భవిష్యత్ పోలీసింగ్ అవసరాలకు తగిన విధంగా లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్ విభాగాలకు మంజూరైన సిబ్బంది సంఖ్యతో బలోపేతం చేయడం జరిగిందన్నారు. పునర్ వ్యవస్థీకరణలో జరగిన మార్పులు, అధికార పరిధి పటాలు,సంప్రదింపు, పోలీస్ స్టేషన్ల వివరాలు,పోలీస్ స్టేషన్ల స్థానాలు త్వరలో హైదరాబాద్ సిటీ పోలీస్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచబడుతాయని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు.

## తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మే డే సంబరాలు



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః 139వ అంతర్జాతీయ మే డేను పురస్కరించుకుని గురువారం బేగంబజార్ డివిజన్ కార్యాలయంవద్ద బేగంబజార్ తోప్‌ఖానావద్ద ఏర్పాటు చేసిన మే డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవానికి ఈ.పి. జాతీయ నాయకులు గోవర్ధన్ ముఖ్య అతిథిగా విచ్చేసి, యూనియన్ జెండాను ఏగురవేసి,అందరికి మే డే శుభకాంక్షలు తెలియజేశారు. ఈ ఉత్సవంలోడివిజన్ అధ్యక్షులు మహేందర్,కార్యదర్శి ఎం.బి. కృష్ణారెడ్డి,లక్ష్మినారాయణ మున్నాలాల్,శ్రీనివాస్,మహ్మద్ సూరజ్,అంబేద్కర్,రాజయ్య, ఉమా శంకర్,శ్రావణ్,లక్ష్మణ్‌రావు,లక్ష్మణ్,మల్లారెడ్డి, హనుమంతు,మోహన్, ప్రవీణ్,ముక్తదీర్, శ్రీకాంత్, కనకయ్య, బాబా ,సి.హెచ్. శ్రీనివాస్,సిద్దార్థ,మధు,తిరుమల రవి, పాండు, బుగ్గప్ప,సైదులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికి మిఠాయిలు పంచి, అనంతర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కార్మికుల శ్రమే అభివృద్ధికి మూలం
### కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కార్మికుల శ్రమే అభివృద్ధికి మూలమని కష్టజీవుల శ్రమను గుర్తించాలని, శ్రమను గౌరవిద్దామని కార్మకులు తమ హక్కుల కోసం పోరాడి సాధించిన రోజు మేడే అని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ అన్నారు. గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఆటో యూనియన్ కార్మికులు, పర్వత్‌నగర్ హరినగర్ ఆటోస్టాండ్ వద్ద, పర్వత్‌నగర్ కమిటీహాల్ వద్ద స్ఫూర్తి భవననిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికుల యూనియన్ సభ్యులు ఏర్పాటు చేసినటువంటి మేడే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. వెంకటేష్, పర్వత్‌నగర్ అధ్యక్షుడు జాహిద్ షరీఫ్ బాబా, టిఆర్ఎస్ రాజు, రాము యాదవ్, హరినగర్ ఎస్బిఐ ఆర్ రమేష్, ప్రేమ్ కుమార్, బైడ్ల యాదయ్య, చంటి, రమేష్, యాది, రాజు, విజయ్, బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ పరిధిలో బాచుపల్లి గ్రామం నందు సర్వేనెంబర్ 345, 406 రేణుక ఎల్లమ్మ కాలనీ నందు 30 ఫీట్ల రోడ్డుని 40 చెట్ల అప్రోచ్ రోడ్ గా చూపించుకొని అక్రమ అనుమతులు పొందిన రైజ్ హారిజోన్ డెవలపర్స్ వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ కాలనీ లేఔట్ రోడ్లన్నీ కూడా 30 ఫీట్లలో మాత్రమే ఉన్న రైజ్ హోరిజోన్ డెవలపర్స్ మాత్రం అప్రోచ్ రోడ్ 40 ఫీట్లలో ఉండాలి కానీ 30 ఫీట్లలో రోడ్ తో అక్రమ నిర్మాణం అనుమతులు ఎలా మంజూరు చేశారని అధికారులను ప్రశ్నించారు. తక్షణమే రైజ్ హోరిజోన్ నిర్మాణం అనుమతులు రద్దు చేయాలని, రేణుక ఎల్లమ్మ కాలనీలో సర్వేనెంబర్ 486 ప్లాట్ నెంబర్ 114 టీఎస్పీ పాస్ ఇన్స్టంట్ అనుమతులు రెండంతస్తుల పొందడమే కాకుండా 25 ఫీట్ల రోడ్ లో మూడు మీటర్లు ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం చేశారన్నారు. దీనిపై గతంలో తాము ఫిర్యాదు చేసిన మున్సిపల్ అధికారులు సర్వే చేసి మార్కింగ్ మాత్రమే చేసి నోటీసులు ఇచ్చి చేతులు దులువుకున్నారని అన్నారు. వెంటనే రోడ్డు ఆక్రమణలను కూల్చివేయాలని, అనుమతులు రద్దు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, కవితా రెడ్డి, అరుణ్ రావు, పివి శ్రీనివాస్, మాధవరావు, మురళి, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉంది : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడిగా అన్నింటికీమించి గోవిందుడుగా కొలవబడుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. గురువారం తిరుమల తిరుపతిలోని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్మరణంతోనే సర్వపాపాలను పోగొట్టేవాడూ ఆ గోవిందుడు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి వారి దివ్య ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమను గుర్తిద్దాం : కూన శ్రీశైలం గౌడ్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : మనం ఎంత అభివృద్ధి చెందినా కార్మికులను ఎప్పుడూ చిన్నచూవు చూడకూ దదు. టెక్నాలజీతో పనులు వేగంగా చేసుకోవచ్చు కానీ కార్మికులు శ్రమతో చేయాల్సిన పనులు ఎన్నో ఉన్నాయని కార్మికుల శ్రమను గుర్తిద్దామని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గండిమైసమ్మ, గ్లాండ్ ఫార్మా కంపెనీలో నిర్వహించిన మేడే వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, లేబర్ యూనియన్ ప్రెసిడెంట్ కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్మికుల జెండాను ఎగరవేసి కార్మికులందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్మికులతో కలిసి కొద్దిసేపు ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మే డే సందర్భంగా కార్మిక శ్రమజీవులందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం గిగ్ వర్కర్ల కోసం 5 లక్షల ప్రమాద బీమాను అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్లాండ్ ఫార్మా కంపెనీ కార్మిక నాయకులు, కార్మికులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపందల చర్య : కార్పొరేటర్ సునీత యాదవ్






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జమ్మూ కాశ్మీర్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి పిరికిపందల చర్య అని మౌలాలి డివి జన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. గురువారం రాత్ర సంతోషి మాత కాలనీ చౌరస్తా నుండి సుధానగర్,ఓల్డ్ సఫిల్ గూడ, ఆఫీసర్స్ కాలనీ, సాయినాధా పురం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించా రు. ఈ సందర్భం గా కార్పొరేటర్ మాట్లాడు తూ.. భారతదేశ అభివృాఎద్ధిని అడ్డుకునేందు కు, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు పొరుగున ఉన్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ లోని ఉగ్రవాదులు ఈ పిరికి పంద చర్యకు పాల్పడ్డారన్నారు. ఉగ్రవాదుల చర్యకు రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వం గట్టి గుణపాఠం చెబుతుందన్నారు. ఈ దాడిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. వారి కుటుంబ సభ్యులకు కార్పొరేటర్ సునీ త శేఖర్ యాదవ్ తీవ్ర సంతాపం తెలిపారు.

## రాజీవ్ యువ వికాసం పథకం ఆన్‌లైన్ దరఖాస్తుల ఫారాలను వార్డు -మండల కార్యాలయంలో అందజేయాలి- తహసిల్దార్ దండు అహల్య



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాజీవ్ యువ వికాసం పథకంకింద మీ సేవా కేంద్రాల్లో ఆన్‌లైన్‌ద్వారా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు తమ ఆన్‌లైన్ హార్డ్ కాపీలను మండల కార్యాలయంలోగాని, సంబంధిత బల్దియా వార్డు కార్యాలయాల్లో సత్వరమే అందజేయాలని గోల్కొండ మండల తహసిల్దార్ దండు అహల్య తెలిపారు. ˊం గోల్కొండ మండల కార్యాలయంలో ఆమె ప్రత్యేకంగా రాజీవ్ యువ వికాసం పథకంకు సంబంధించి మీ సేవ కేంద్రాలద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు,తమ హార్ట్ కాపీలను వెంటనే మండల,బల్దియా సంబంధిత వార్డు కార్యాలయంలో సమర్పించాలని ఆమె తెలిపారు. గోల్కొండ మండల పరిధిలో మీసేవా కేంద్రాల్లో ఆన్‌లైన్‌ద్వారా ఏస్సీ కార్పొరేషన్‌కింద 317,ఏస్టీ కార్పొరేషన్‌కింద 34,బి.సి. కార్పొరేషన్‌కింద 385,ఈ.బి.సి.(ఈ.డబ్ల్యు.ఎస్.)కింద 35,మైనార్టీ కార్పొరేషన్ కింద 2727,క్రిష్టియన్ మైనార్టీ కార్పొరేషన్ కింద 9 దరఖాస్తులు అందినట్లు, మొత్తం 3507 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు,వాటిలో కొంతమేరకే ఆన్‌లైన్ దరఖాస్తులు అందినట్లు, ఏవరైతే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారో,అట్టి దరఖాస్తుదారులు తమ హార్ట్ కాపీలను మండల ,సంబంధిత బల్దియా వార్డు కార్యాలయాల్లో వెంటనే అందజేసి, తమకు సహకరించాలని తహసిల్దార్ దండు అహల్య కోరారు. .

# తెలుగు భాష బ్రతకాలి

## మహారాష్ట్ర పూర్వ గవర్నర్ విద్యాసాగర్ రావు ఆకాంక్ష

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మనదేశంలోనే కాదు ప్రపంచంలోని ఏ దేశంలోనైనా ఒక స్థాయి వరకు మాతృా ఎభాషలో విద్యాభ్యాసం ద్వారా మేధావుల్ని, సమాజానికి ఉత్తమ పౌరుల్ని అందించిన దాఖలాలున్నాయని మహారాష్ట్ర పూర్వ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు అన్నారు.తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళామందిరంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు డాక్టర్ ఎం శ్రీధర్ రెడ్డి పేరుతో ఏర్పాటు చేసిన పురస్కారాన్ని గురువారం ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, పాత్రికేయుడు పాశం యాదగిరి కి ప్రదానం చేశారు.పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి తో కలిసి విద్యాసాగర్ రావు యాదగిరి కి 25 వేల రూపాయల నగదు, జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇంకా తెలుగు భాష బ్రతికి ఉండడం సంతోషించదగిన విషయమని అన్నారు.పరిషత్తు అధ్యక్షులు ఆచార్యులు శివారెడ్డి మాట్లాడుతూ పరిషత్తు 82 సంవత్సరాలుగా తెలుగు భాష సేవలో తన వంతు




పాత్ర నిర్వహిస్తున్నదని అన్నారు.పురస్కార గ్రహీత పాశం యాదగిరి పర్యావరణ న్యాయం అనే అంశంపై ప్రసంగించారు.ఎండోమెంట్ ఏర్పాటు చేసిన డాక్టర్ విజయలక్ష్మి, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య సమావేశంలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ జిల్లాలో సన్న బియ్యం పంపిణీ

## • పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం • కాంగ్రెస్ నేత పులిపాటి రాజశ్ కుమార్




చార్మినార్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టగా అందిస్తున్న సన్న బియ్యాన్ని గురువారంనాడు హైదరాబాద్ జిల్లాలో కూడ ప్రారంభించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ బహదూర్ పురా ఎమ్మెల్యే కంటెస్ట్ అభ్యర్థి పులిపాటి రాజేశ్ కుమార్ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు తీసుకొచ్చిందని, వీటిలో ఈ సన్న బియ్యం పంపిణీ కూడా ఒకటి అని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని ఆయన వెల్లడించారు. ఇదిలావుంటే తెలంగాణ వ్యాప్తంగా ఏప్రిల్ నెలలోనే సన్న బియ్యం పథకం ప్రారంభంమైన హైదరాబాద్ జిల్లాలో ఎన్నికల కోడ్ ఉన్నందున సన్న బియ్యం పంపిణి కార్యక్రమం గురువారం నుండి ప్రారంభమైంది.

## కులగణన నిర్ణయం హర్షణీయం - బీజేపీ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 01): కేంద్ర ప్రభుత్వం కుల గణన చేపట్టాల్సిన తీసుకున్న నిర్ణయం అభినందించదగ్గ విషయమని బీజేపీ నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు మెండే నాగేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీ నారాయణ అన్నారు. గురువారం జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ పిలుపు మేరకు ఓబీసీ మోర్చా నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు సొంటి శేఖరప్ప ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందని అన్నారు. ఈ నిర్ణయం మేరకు కులగణన పూర్తి చేసి ప్రజలకు వాటి ఫలాలను అందించాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రధాని మోడీ సారధ్యంలో దేశ ప్రజలకు న్యాయం జరగడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందిగారి శివరాజ్, ఆదిత్యరెడ్డి, బుచ్చిరెడ్డి, కృష్ణ, నడిమింటి రాజేందర్, మస్కురి వెంకటేష్, తలారి నరేష్, గోదా రవి యాదవ్, బ్రహ్మచారి, కుమార్, బలవంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 01): కార్మికుల కోసం మేడే వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని సీపీఐ కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాల నర్సింగ్‌రావు అన్నారు. 139 వ మేడేను పురస్కరించుకొని గండిపేట్ మండలంలోని నార్సింగి మున్సిపాలిటీలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. ఈ మేరకు కార్మికులందరూ ముక్తకంఠంతో ఏకమై పోరాడాలన్నారు. అనంతరం గండిపేట్ మండలంలోని మణికొండ మున్సిపాలిటీలో మేడే సందర్భంగా ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లేష్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి నర్సింహ్మారెడ్డి, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు శంకరయ్య, సత్యం, మండల కార్యదర్శి స్వామి, బీఓసీ కార్యదర్శి బాబురావు, సహదేవ్, శ్రీను, మహ్మద్, గుర్నాథ్, ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా కులగణన, జనాబా లెక్కల పై కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదం పొందడం

- దేశ ప్రధాన మంత్రి నరేంద్ర కి ప్రత్యేక ధన్యవాదాలు
- ఈ కులగణన, జనాబా లెక్కల తో బి సి లకు ఎంతో ప్రాధాన్యత
- బిజెపి రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు మచ్చ సుధాకర్ రావు

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మే:2): ఈ రోజు కేంద్రములో ప్రధాన మంత్రి మోడీ అద్యక్షణలో క్యాబినెట్ ఆమోదం పొందడం బడుగు వర్గాల వారికి ఎంతో మేలు చేస్తాయని మచ్చ సుధాకర్ రావు తెలిపారు. మన జిల్లా ప్రజలు ఎన్నో కష్టాల నుంచి గట్టెక్కించే నదుకు మోడీ సహకరించి నందుకు ప్రధాన మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశంలో బడుగు బలహీన వర్గాల వారికి ఎంతో మేలు చేకూరుతుందని ఆయన తెలిపారు.

